# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 243 | శుక్రవారం 15 మార్చి 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




## రుణాలివ్వడం సామాజిక బాధ్యతగా గర్తించాలి

- బ్యాంకర్లతో మల్లు భట్టివిక్రమార్క
- వ్యవసాయం, హౌసింగ్, విద్యా రుణాలను బ్యాంకర్లు ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచన
- వ్యాపారంలో విఫలమైన ఈము రైతులకు రుణాల చెల్లింపులో వన్ టైం సెటిల్మెంట్ చేయాలని సలహా
- బ్యాంకర్లు వ్యాపారాలను ప్రోత్సహించాలన్న భట్టివిక్రమార్క

హైదరాబాద్

వ్యవసాయం, హౌసింగ్, విద్యా రుణాలను బ్యాంకర్లు ప్రాధాన్యతగా తీసుకోవాలని... రుణాలివ్వడం సామాజిక బాధ్యతగా గుర్తించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లో ఓ హోటల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా -మిగతా3లో


# రేవంత్ గెలుపు మంత్రం

- తెలంగాణలో పొలిటికల్ ట్విస్ట్..
- జితేందర్ రెడ్డి ఇంటికి రేవంత్
- మహబూబ్‌నగర్ ఎంపీ స్థానం ఆశించిన జితేందర్ రెడ్డి
- డీకే అరుణకు అవకాశం కల్పించడంతో తీవ్ర నిరాశ
- జితేందర్ రెడ్డి గతంలో బీజేపీ హైకమాండ్‌ను టార్గెట్ చేసి పలు సెటైరికల్

హైదరాబాద్:

లోక్‌సభ ఎన్నికల వేళ ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీ సీనియర్ నేత జితేందర్ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డితో భేటీ అయ్యారు. అయితే, రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జితేందర్ రెడ్డి మహబూబ్‌నగర్ ఎంపీ స్థానం నుంచి ఆశించారు. మొదటి నుంచి ఇక్కడ పోటీ చేయాలని జితేందర్ రెడ్డి ప్లాన్ చేసుకున్నారు. కానీ, బీజేపీ హైకమాండ్ మాత్రం జితేందర్ రెడ్డిని కాదని డీకే అరుణకు అవకాశం కల్పించింది. దీంతో, టికెట్ ఆశించిన జితేందర్ రెడ్డి భంగపాటుకు గురయ్యారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ ఆయన ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌తో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఉన్నారు.

ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ మా ఇంటికి రావడం కొత్తేమీ కాదు. తన అన్న ఇంటికి వచ్చాడు అంతే. మాది ఒక్కటే జిల్లా. నాకు సీటు రాలేదని ఓదర్చాడానికే వచ్చాడు. నేను ప్రస్తుతం బీజేపీలోనే ఉన్నాను. బీజేపీలో సంతోషంగానే ఉన్నాను. నా సీటు గురించి అధిష్టానం చూసుకుటుంది. -మిగతా3లో



## జమిలి ఎన్నికలకు ఓకే అంటే.. నెక్స్ట్ జరిగేదిదే..!




- 2029 దేశవ్యాప్తంగా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించొచ్చు
- అన్ని రాష్ట్రాల అసెంబ్లీ, స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించ్చు
- భారీ వ్యయంతో పాటు.. పెద్ద సంఖ్యలో అధికార గణం అవసం అవుతుందని అంచనా

# భాగ్యనగరం వేదికగా ఎన్నికల శంఖారావం

- ప్రధాని మోదీ తెలంగాణ షెడ్యూల్ ఖరారు
- 15న మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ప్రచారపర్వానికి శ్రీకారం
- లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించాలని భావిస్తున్న భారతీయ జనతాపార్టీ
- ప్రచారపర్వంలోకి రంగంలో జాతీయ నేతలు
- రెండు రోజుల క్రితం హెూం మంత్రి అమిత్‌షా
- పది రోజుల వ్యవధిలోనే ప్రధాని రెండోసారి రాష్ట్రానికి వస్తుండడం గమనార్హం



హైదరాబాద్

భాగ్యనగరం వేదికగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. ఒకట్రెండు రోజుల్లో ఎన్నికల నగారా మోగనుందనే సంకేతాల నేపథ్యంలో ప్రధాని మోదీ.. ఈ నెల 15న మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ప్రచారపర్వానికి శ్రీకారం చుట్టనున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించాలని భావిస్తున్న భారతీయ జనతాపార్టీ..మల్కాజ్‌గిరి స్థానంపై ప్రత్యేక దృష్టి సారించింది. సిట్టింగ్ సికింద్రాబాద్ స్థానం సహా మల్కాజ్‌గిరి, చేవెళ్ల, హైదరాబాద్ స్థానాలపై ఫోకస్ పెట్టిన కమలదళం..ప్రచారపర్వంలోకి జాతీయ నేతలను -మిగతా3లో




## ప్రతిపక్షాలకు ఏ పనీ లేదు.. సీఏఏను వెనక్కి తీసుకోం

- సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్‌ను కూడా స్వార్థ రాజకీయాల కోసం చేసినట్లు వారు విమర్శిస్తుంటారు
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోకూడదా?
- ఆర్టికల్ 370 రద్దును కూడా రాజకీయ లబ్ది కోసం చేసినట్లు ప్రతిపక్షాలు పేర్కొన్నాయి
- కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా

# పార్లమెంట్ ఎన్నికల్లో మనదే గెలుపు



- ఆదిలాబాద్ బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమావేశం...
- లోక్ సభ అభ్యర్థి ఎంపికపై చర్చ
- లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేయడంపై కేసీఆర్ దిశా నిర్దేశనం
- ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పేరును లోక్ సభకు పరిశీలిస్తున్న కేసీఆర్
- గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆత్రం సక్కుకు టిక్కెట్ ఇవ్వని కేసీఆర్
- లోక్ సభ టిక్కెట్ కేటాయిస్తామని అధిష్ఠానం హామీ

హైదరాబాద్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ ముఖ్య నేతలతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ భేటీ ముగిసింది. నందినగర్‌లోని తన నివాసంలో జరిగిన ఈ సమావేశంలో రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఆదిలాబాద్ లోక్ సభ అభ్యర్థి ఎంపికతోపాటు పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, మాజీ మంత్రులు వేణుగోపాలచారి, జోగు రామన్న తదితరులు పాల్గొన్నారు. అయితే కేసీఆర్ సమావేశానికి మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి గైర్హాజర య్యారు. ఈ భేటీలో లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, శ్రేణులను ఎన్నికలకు సిద్ధం -మిగతా3లో



## తెలంగాణలో బీజేపీకి దూకుడు

- 8 సీట్లు గెలిచే ఛాన్స్, కాంగ్రెస్‌కు 6 సీట్లు
- న్యూస్18 మెగా ఒపీనియన్ పోల్ సర్వే వెల్లడి
- బీజేపీ తన లోక్ సభ సీట్లను గతంలో కంటే రెండింతలు పెంచుకునే అవకాశం
- కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ ఆరు సీట్లకు పరిమితం
- బీఆర్ఎస్ 7 సీట్లు కోల్పోయి రెండు చోట్ల గెలువవచ్చునన్న సర్వే

# జమిలి ఎన్నికలకు ఓకే అంటే.. నెక్స్ట్ జరిగేదిదే!




ఒకే దేశం.. ఒకే ఎన్నికకు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోనే హైలెవల్ కమిటీ తన నివేదికను గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేశారు. ఈ నివేదికలో దేశంలో జమిలి ఎన్నికలు సాధ్యమేనని కమిటీ స్పష్టం చేసింది. 2029 దేశవ్యాప్తంగా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించొచ్చని పేర్కొంది. ఈ ప్రతిపాదనకు పార్లమెంట్ ఆమోదం తెలిపితే.. 2029లో దేశ వ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలతో పాటే.. అన్ని రాష్ట్రాల అసెంబ్లీ, స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. అయితే, ఈ ఎన్నికల నిర్వహణ అంత ఆశామాషీ ఏం కాదని నిపుణులు చెబుతున్నారు. భారీ వ్యయంతో పాటు.. పెద్ద సంఖ్యలో అధికార గణం అవసం అవుతుందని అంచనా వేస్తున్నారు. అంతకంటే ముందు.. జమిలి ఎన్నికలను అమలు చేయాలంటే రాజ్యాంగంలో పలు సవరణలు చేయాల్సి ఉంటుంది. ఇవన్నీ ఓకే అయితే.. అసలైన సవాల్ మరోటి ఉంది. అదేంటంటే..

**అందరిలో మెదిలే ప్రశ్న..**

ఇవాళో రేపో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కానుంది. ఏప్రిల్ చివరలో గానీ, మే మొదటి వారంలో గానీ ఎన్నికలు జరగనున్నాయి. లోక్‌సభ ఎన్నికలతో పాటే.. 5 రాష్ట్రాల్లోనూ ఎన్నికలు జరగనున్నాయి. అంటే మళ్లీ ఐదేళ్ల తరువాత 2029లో లోక్‌సభ ఎన్నికలతో పాటు ఈ 5 రాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతాయి. ఈ మధ్యకాలంలో దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఒకవేళ జమిలి ఎన్నికలకు పార్లమెంట్ ఆమోదం తెలిపితే.. అప్పుడు అన్ని రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు ఎలా నిర్వహిస్తారనే సందేహం సహజంగానే అందరిలోనూ ఉంటుంది.

**అయితే పొడగింపు.. లేదంటే రద్దు..**

జమిలి ఎన్నికలు అమల్లోకి వస్తే.. జూన్ 2024 - మే 2029 మధ్య ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల అసెంబ్లీల పదవీకాలం 18వ లోక్‌సభతో ముగుస్తుంది. అంటే ఈ వన్-టైమ్ ఎన్నికల కసరత్తులో కొన్ని అసెంబ్లీల పదవీకాలం ఐదేళ్ల లోపే ఉంటుంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, పంజాబ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ వంటి రాష్ట్రాల అసెంబ్లీల పదవీకాలం జూన్ 2024, మే 2029 మధ్య ముగుస్తుంది. అంటే కొత్తగా ఎన్నికైన ప్రభుత్వానికి ఎక్కువ సమయం దొరకదు. ఉదాహరణకు తెలంగాణలో రేవంత్ సర్కార్ డిసెంబర్ 2023లో ఏర్పాటైంది. అంటే 2028 నవంబర్‌లో ఎన్నికలు నిర్వహించి.. డిసెంబర్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి. కానీ, జమిలి ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ గడువును పొడగించడం జరుగుతుంది. ఒకవేళ ప్రభుత్వం గడువు మే 2029 దాటి ఉన్నట్లయితే.. ఆ ప్రభుత్వాన్ని రద్దు చేసి మళ్లీ ఎన్నికలకు పోవాల్సి ఉంటుందన్నమాట.

# ప్రపంచంలోనే అత్యంత అవినీతి దేశం ఇదే.. భారతదేశం పరిస్థితి ఏంటంటే..




అవినీతి.. ఏ దేశ అభివృద్ధినైనా అడ్డుకునే శక్తి దీనికి ఉంది. దేశ ఆర్థిక పతనానికి ప్రధాన కారణంగా నిలుస్తోంది. ఎడతెగని అవినీతి కారణంగా ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి నెలకొంటోంది. ఇది ప్రజల జీవితాన్ని అనేక ఇబ్బందులకు గురి చేస్తుంది. అందుకే అవినీతిని నిరోధించాలంటూ అనేక మంది ప్రజలు నిరసనలు చేస్తుంటారు. ఇవి ఒక్క ప్రదేశానికే పరిమితమవలేదు. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ట్రాన్స్ పరెన్సీ ఇంటర్నేషనల్ లో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. ప్రపంచంలో అత్యంత అవినీతి జరిగే దేశాల వివరాలు వెల్లడించింది. ప్రపంచం ( %ఔశీతీశ్రీస% ) లో అత్యంత అవినీతి ఏ దేశంలో జరుగుతోందో.. అందులో భారతదేశ పరిస్థితి ఎలా ఉందో ఇప్పుడు తెలుసుకుందాం. దేశాల్లో ఏయే దేశాల పేర్లు అగ్రస్థానంలో ఉన్నాయో తెలుసా. కాకపోతే ఈరోజు తెలియజేయండి. ఈ జాబితాలో భారత్ స్థానం ఏమిటో కూడా తెలుసుకుందాం. అత్యంత అవినీతి దేశాల జాబితాను ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ విడుదల చేసింది. ఇందులో ప్రపంచంలోని 180 దేశాలు పాల్గొన్నాయి. ఈ ఏడాది విడుదలైన నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యంత అవినీతి దేశంగా సోమాలియా నిలిచింది. ఈ జాబితాలో వెనిజులా రెండో స్థానంలో, సిరియా మూడో స్థానంలో నిలవగా దక్షిణ సూడాన్, యెమెన్ లు నాలుగైదు స్థానాల్లో నిలిచాయి. భారతదేశం 93వ స్థానం సంపాదించింది. సీపీఐ మార్కింగ్‌లో భారత్‌కు 100కు 39 మార్కులు వచ్చాయి. 2022లో ఈ జాబితాలో భారత్ 85వ స్థానంలో ఉండగా, ఇప్పుడు 93వ స్థానానికి పడిపోయింది. ఈ నివేదిక ప్రకారం అవినీతి రహిత దేశంగా డెన్మార్క్ వరసగా ఆరో ఏడాది సైతం అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. భారతదేశానికి పొరుగునే ఉన్న చైనాలో భారతదేశం కంటే తక్కువ అవినీతి ఉండగా పాకిస్థాన్‌లో ఎక్కువ అవినీతి ఉంది.

# కేంద్ర ఎన్నికల సంఘానికి ఇద్దరు కొత్త కమిషనర్లు




**న్యూఢిల్లీ:** భారత ఎన్నికల సంఘానికి కొత్తగా ఇద్దరు కమిషనర్ల నియామకమయ్యారు. కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా కేరళకు చెందిన మాజీ ఐఏఎస్ జ్ఞానేష్‌కుమార్, పంజాబ్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ సుఖ్‌భీర్ సింగ్ సంధును ఎంపిక చేశారు. కాగా గత నెలలో ఎన్నికల కమిషనర్ అనుప్ చంద్ర పాండే పదవీ విరమణ చేయగా, ఇటీవల అరుణ్ గోయల్ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో రెండు ఎన్నికల కమిషనర్ పోస్టులు ఖాళీ అయిన సంగతి తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించడానికి ఇంక కొన్ని రోజులే ఉందనగా కేంద్ర ఎన్నికల సంఘంలో ఇద్దరు కమిషనర్ల రాజీనామాతో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఒక్కరే ఈసీఐలో మిగిలారు. దీంతో తాజాగా ఇద్దరు కమిషనర్లను సెలక్షన్ కమిటీ నియమించింది. కాగా జ్ఞానేష్‌కుమార్.. 1988 బ్యాచ్ కేరళ కేడర్‌కు చెందిన ఐఏఎస్ మాజీ అధికారి. ఆర్టికల్ 370 రద్దు సమయంలో కేంద్ర హోం శాఖ వ్యవహారాల తరఫున కశ్మీర్ డివిజన్‌ను పర్యవేక్షించారు. గతంలో పలు కేంద్ర మంత్రిత్వ శాఖలకు కార్యదర్శిగా పనిచేశారు. ఈ సెలక్షన్ కమిటీలో ప్రధానమంత్రితో పాటు ఓ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, లోక్‌సభలో కాంగ్రెస్ నాయకుడు అధిర్ రంజన్ చౌదరి కూడా ఉన్నారు. గురువారం ప్రధాని మోదీ అధ్యక్షతన ఎలక్షన్ కమిషన్ భేటీ అయ్యింది. అనంతరం న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంశాఖ కార్యదర్శి, శిక్షణ వ్యవహారాలశాఖ కార్యదర్శి సభ్యులుగా ఉన్న సెర్చ్ కమిటీ ప్రతిపాదించిన పేర్ల జాబితాపై చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇక రాజీవ్ కుమార్ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో పదవీ విరమణ చేయనున్నారు. సెలక్షన్ కమిటీలో సభ్యుడైన కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చైదరి.. కేంద్రంపై మండిపడ్డారు. భారత ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్ర మంత్రిని నియమించడం సరైంది కాదని అన్నారు. ఈ కమిటీలో సీజేఐ ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. గత రాత్రి తనకు 212 పేర్లను పంపించారని, మళ్లీ సమావేశానికి 10 నిమిషాల ముందు ఆరుగురు పేర్లను చెప్పారని అన్నారు. ప్యానెల్‌లో ప్రభుత్వానికే మెజారిటీ ఉందని.. వారు కోరుకున్నదే జరుగుతుందన్నారు.

# ప్రతిపక్షాలకు ఏ పనీ లేదు.. సీఏఏను వెనక్కి తీసుకోం




**ఢిల్లీ:** పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. ఎట్టి పరిస్థితుల్లో సీఏఏను వెనక్కి తీసుకోమని స్పష్టం చేశారాయన. 'ప్రతిపక్షాలకు ఏ పనీ లేదు. సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్‌ను కూడా స్వార్థ రాజకీయాల కోసం చేసినట్లు వారు విమర్శిస్తుంటారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోకూడదా?. ఆర్టికల్ 370 రద్దును కూడా రాజకీయ లబ్ధి కోసం చేసినట్లు ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. వాళ్ల చరిత్ర అంతా చెప్పింది చేయకపోవడమే.. కానీ మోదీ ఇచ్చిన ప్రతి గ్యారంటీని సాకారం చేశారు' అని అమిత్ షా తెలిపారు. "రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. కానీ, ఇప్పుడు తీసుకొచ్చిన చట్టం పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌లలో పీడనకు గురైన ముస్లిమేతర మైనారిటీల కోసం ఉద్దేశించినది. ముస్లింలు ఈ దేశ పౌరసత్వం కోసం దరఖాస్తు చేయకుండా ఈ చట్టం నిషేధించదు. దీని గురించి నేను చాలా వేదికలపై మాట్లాడాను. ఏ పౌరుడి హక్కులను ఈ చట్టం తొలగించదు. అందువల్ల ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు" అని అమిత్ షా వెల్లడించారు. ఆశ్రయం కోరి వచ్చిన వారికి భారత పౌరసత్వం కల్పించడమనేది మన సార్వభౌమ నిర్ణయమని, దానిపై రాజీపడేది లేదు. పౌరసత్వం కోసం అందరికీ తలుపులు తెరిచే ఉన్నాయి. సీఏఏ రాజ్యాంగ విరుద్ధమని వాళ్లు చేస్తున్న వాదనలో ఎలాంటి వాస్తవం లేదు. అది ఆర్టికల్ 14కు ఎలాంటి భంగం కలిగించదు. అలాగే.. %చీ=జ%(జాతీయ పౌర పట్టిక(ఎన్ఆర్‌సీ)తో సీఏఏకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టత ఇచ్చారాయన..

**చట్టం అమలు కేంద్రం అంశం..**

సీఏఏను తమ రాష్ట్రాల్లో అమలు చేయబోమని తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు చేసిన వ్యాఖ్యలను షా తప్పుబట్టారు. "ఇది కేంద్రానికి సంబంధించిన అంశం. రాష్ట్రాలది కాదు. ఎన్నికల తర్వాత అందరూ దీనికి సహకరిస్తే మంచిది. బుజ్జగింపు రాజకీయాల కోసం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయొద్దు" అని షా గట్టిగా చెప్పారు. సీఏఏపై ఆందోళనలు ఉద్ధృతమైతే చట్టం అమలుపై పునరాలోచనలు చేస్తారా? అన్న ప్రశ్నకు అమిత్ షా స్పందిస్తూ ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. "తాము అధికారంలోకి వస్తే చట్టాన్ని ఉపసంహరిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

## వారి పేరు, ఫొటోలు వాడకండి



రాజకీయ ప్రయోజనాల కోసం పేరు, ఫోటోలను దుర్వినియోగం చేస్తున్నారంటూ.. శరద్ పవార్ వర్గం దాఖలు చేసిన పిటిషన్‌పై అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీకి సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. శరద్ పవార్ పేరు, చిత్రాలను ఉపయోగించబోమని హామీ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. కేంద్ర మాజీ మంత్రి శరద్ పవార్ స్థాపించిన ఎన్‌సీపీ గత ఏడాది జూలైలో అజిత్ పవార్.. ఆయనకు మద్దతుగా ఉన్న ఎమ్మెల్యేలు ఏకనాథ్ షిండే నేతృత్వంలోని మహారాష్ట్ర ప్రభుత్వంలో చేరిన తర్వాత చీలిపోయింది. ప్రత్యేకంగా పార్టీ ఉన్నప్పుడు శరద్ పవార్ ఫొటోను ఎందుకు వినియోగిస్తున్నారని అజిత్ వర్గాన్ని కోర్టు ప్రశ్నించింది. మీరు సొంత పార్టీ గుర్తింపుతో ముందుకు వెళ్ళాలి అని సుప్రీంకోర్టు అజిత్ వర్గానికి సూచించింది. అజిత్ పవర్ వర్గం తరఫున సీనియర్ న్యాయవాది మణిందర్ సింగ్ వాదనలు వినిపిస్తూ.. పార్టీ శరద్ పవార్ పేరును ఉపయోగించడం లేదని, కొందరు గుర్తు తెలియని కార్యకర్తలే ఈ పనులు చేస్తున్నట్లు వెల్లడించారు. సోషల్ మీడియాలో కార్యకర్తలను నిలువరించడం సాధ్యం కాదని అజిత్ వర్గం పేర్కొన్నారు. అజిత్ వర్గం వాదనలు విన్న తరువాత.. మీ కార్యకర్తలను అదుపులో ఉంచుకోవాల్సిన బాధ్యత మీదే అంటూ కోర్టు స్పష్టం చేసింది. రెండు పార్టీలుగా విడిపోయిన తరువాత తప్పకుండా కొన్ని రూల్స్ పాటించాల్సిన అవసరం చాలా ఉందని వెల్లడించారు. శరద్ పవార్ వర్గం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టులు వాదనలు వినిపిస్తూ.. అజిత్ వర్గం ఎన్‌సీపీ ఎన్నికల గుర్తు గడియారాన్ని ఉపయోగిస్తుందని తెలిపారు. ఆ గుర్తుకు శరద్ పవార్‌కు ఉన్న రాజకీయ బంధం గురించి అందరికి తెలుసని అన్నారు.

## బీజేపీలో చేరిన మాజీ సీఎం భార్య




ఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సస్పెండెడ్ ఎంపీ, పంజాబ్ మాజీ సీఎం అమరేందర్‌సింగ్ సతీమణి ప్రణీత్ కౌర్ కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చారు. పంజాబ్‌లోని పటియాలా కాంగ్రెస్ ఎంపీ అయిన ప్రణీత్ కౌర్ గతేడాది సస్పెన్షన్‌కు గురయ్యారు. ప్రణీత్ కౌర్.. తాజాగా గురువారం బీజేపీలో చేరారు. ఢిల్లీలో ఆమె పంజాబ్ బీజేపీ చీఫ్ సునీల్ జాఖర్, ఇతర బీజేపీ సీనియర్ నాయకుల సమక్షంలో కమలం పార్టీలో చేశారు. బీజేపీలో చేరిన తర్వాత ప్రణీత్ కౌర్ మీడియాతో మాట్లాడారు. 'నరేంద్రమోదీ నాయకత్వంలో నా నియోజకవర్గం, రాష్ట్రం, దేశంలోని ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. గతంలో ఏం జరిగిందో నాకు అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీలో నా ఇన్నింగ్స్ బాగా ఉండేది. ఇప్పుడు బీజేపీలో కూడా నా ఇన్నింగ్స్ బాగుంటుందని ఆశిస్తున్నా'అని పేర్కొన్నారు. తాను వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తానా? లేదా? అనే విషయాన్ని బీజేపీ అధిష్టానం నిర్ణయిస్తుందని తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు 2023లో కాంగ్రెస్ పార్టీ ప్రణీత్ కౌర్‌ను సస్పెండ్ చేసింది. ఇక.. ప్రణీత్ కౌర్ భర్త కెప్టెన్ అమరేందర్ సింగ్ కాంగ్రెస్ పార్టీ తరఫున పంజాబ్‌కు రెండుసార్లు సీఎంగా పని చేసిన విషయం తెలిసిందే. 2021లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి అమరేందర్ సింగ్ సొంతగా పంజాబ్ లోక్ కాంగ్రెస్ (పీఎల్‌సీ) అనే పార్టీ స్థాపించారు. అనంతరం 2022 సెప్టెంబర్ తన పార్టీని బీజేపీలో విలీనం చేశారు. ఇక.. అమరేందర్ సింగ్ కూతురు జై ఇందర్ కౌర్ కూడా బీజేపీలోనే ఉన్నారు. అయితే బీజేపీ తరఫున పటియాలా పార్లమెంట్ స్థానం నుంచి జై ఇందర్ కౌర్ బరిలోకి దిగుతారని ఊహాగానాలు వస్తున్నాయి.

## లోక్‌సభ ఎన్నికలపై అస్సాం సీఎం కీలకవ్యాఖ్యలు



వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 14 లోక్‌సభ స్థానాల్లో 13 స్థానాలను భారతీయ జనతా పార్టీ, దాని మిత్రపక్షాలు గెలుచుకుంటాయి. ఈ విషయాన్ని గౌహతిలోని లోక్ సేవా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అస్సాం ముఖ్యమంత్రి 'హిమంత బిస్వా శర్మ' ప్రకటించారు. కాంగ్రెస్ తన అభ్యర్థులను ప్రకటించిన తర్వాత ఈ సారి తప్పకుండా 13 సీట్లు గెలుస్తామనే నమ్మకం వచ్చిందని హిమంత బిస్వా అన్నారు. అంతే కాకుండా డిబ్రూగఢ్‌లో సర్బానంద సోనోవాల్ మూడు లక్షల ఓట్ల మెజార్టీతో గెలుస్తారని అన్నారు. అయితే ధుబ్రి సీటును గెలవలేమని ప్రస్తావించారు. అస్సాంలో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా చూసి చాలా సంతోషించాను. ఈ ఏట కాంగ్రెస్ పరాభవం తప్పదని.. మొత్తం ఈశాన్య ప్రాంతంలో కాంగ్రెస్ ఒక్క లోక్‌సభ సీటును కూడా గెలుచుకోలేకపోవచ్చని అస్సాం డిప్యూటీ స్పీకర్ నుమాల్ మోమిన్ అన్నారు. అస్సాంలో బీజేపీ 11 స్థానాల్లో పోటీ చేస్తుండగా, దాని మిత్రపక్షం అసోం గణ పరిషత్ బార్‌పేట, ధుబ్రీ స్థానాల్లో, యూపీపీఎల్ కోక్రార్ఝర్ స్థానాల్లో పోటీ చేయనున్నాయి. అయితే జోర్హాట్‌లో గౌరవ్ గొగోయ్, నాగావ్‌లో ప్రద్యుత్ బోరోడోలోయ్, గౌహతిలో మీరా బర్తకూర్ గోస్వామి, ధుబ్రిలో రకీబుల్ హుస్సేన్, దీఫూలో జైరామ్ ఇంగ్లెంగ్ సహా అస్సాంలోని 12 పార్లమెంట్ నియోజకవర్గాలకు కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను ప్రకటించింది.

## 23 జాతుల పెంపుడు శునకాలపై కేంద్రం బ్యాన్!



**న్యూఢిల్లీ:** పెంపుడు కుక్కల పెంపకం విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసు కుంది. తరుచూ ప్రజలపై దాడులకు ప్రాడు తూ మరణాలకు కారణమ వుతున్న 23 జాతులకు చెందిన పెంపుడు శునకా ల అమ్మకాలపై నిషేధం విధించాలని రాష్ట్రాలను ఆదేశించింది. ఈ 23 బ్రీడ్స్ అత్యంత ప్రమాదకరమైనవిగా కేంద్రం పేర్కొంది. బ్యాన్ విధించిన వాటిలో పిట్ బుల్ టెర్రియర్, అమెరికన్ బుల్‌డాగ్, రోట్ వీలర్, మస్టిఫ్స్, టొసా ఇను, అమెరికన్ స్టాఫర్డ్‌షైర్ టెర్రియర్, డోగో అర్జెంటీనో, సెంట్రల్ ఆసియన్ షెఫర్డ్, సౌత్ రష్యన్ షెఫర్డ్, వూల్ఫ్ డాగ్స్, మాస్కో గార్డ్ తదితర జాతుల శునకాలు ఈ జాబితాలో ఉన్నాయి. వీటి సంతాన వృద్ధి(బ్రీడింగ్)ని కూడా అడ్డుకొనేలా చర్యలు చేపట్టాలని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు కేంద్ర పశుసంవర్ధక శాఖ లేఖలు రాసింది. పౌరులు, పౌర సంస్థలు, జంతు సంరక్షణ సంస్థల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

# భాగ్యనగరం వేదికగా ఎన్నికల శంఖారావం

-మొదటి పేజి తరువాయి

రంగంలోకి దించుతోంది. రెండు రోజుల క్రితం హోం మంత్రి అమిత్‌షా నగరంలో పర్యటించగా..పది రోజుల వ్యవధిలోనే ప్రధాని రెండోసారి రాష్ట్రానికి వస్తుండడం గమనార్హం. ఇటీవల నగర శివార్లలోని పటాన్‌చెరులో జరిగిన బహిరంగ సభలో మోదీ పాల్గొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే లోక్‌సభ ఎన్నికలకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ నగర ఓటర్లను ఆకట్టుకునేందుకు రోడ్‌షోలు నిర్వహిస్తోంది. మల్కాజ్‌గిరిలో సుమారు 5 కిలోమీటర్ల మేర ప్రధాని రోడ్ షో నిర్వహించేలా కార్యక్రమాన్ని రూపొందించింది.

**పీఎం పర్యటన నేపథ్యంలో ఆంక్షలు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో పోలీసులు పలు ఆంక్షలు విధించారు. ఈ నెల 15న మల్కాజ్‌గిరిలో జరగనున్న సభలో మోదీ పాల్గొన నున్నారు. దీంతో మీర్జాల్‌గూడ నుంచి మల్కాజ్‌గిరి క్రాస్ రోడ్ వరకు 5 కి.మీ. మేర పారా గ్లైడర్లు, రిమోట్ కంట్రోల్ డ్రోన్‌లు, రిమోట్ కంట్రోల్ మైక్రో లైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను



ఎగరవేయడానికి అనుమతి లేదని రాచకొండ పోలీసు కమిషనర్ తరుణ్ జోషి ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఐపీసీ సెక్షన్ 188, 121, 121 (ఏ), 287, 336, 337, 338 కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన షెడ్యూల్**

రేపు సాయంత్రం 4.55కి బేగంపేట విమానాశ్రయంకు చేరుకోనున్న ప్రధాని సాయంత్రం 5.15 నుంచి 6.15 వరకు మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గ పరిధిలో చేపట్టే రోడ్ షోలో పాల్గొననున్నారు. 6.40 గంటలకు రాజ్ భవన్ చేరుకోనున్న ప్రధాని.. రాజ్‌భవన్‌లో బస. ఈ నెల 16న ఉదయం 10.45 గంటలకు రాజ్ భవన్ నుంచి బయలుదేరనున్న ప్రధాని 11 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి నాగర్ కర్నూల్ వెళ్లనున్న మోదీ 11.45 నుంచి 12.45 వరకు నాగర్ కర్నూల్ లో ప్రధాని మోదీ బహిరంగ సభ ఒంటి గంటకు నాగర్ కర్నూల్ నుంచి గుల్బర్గా వెళ్లనున్న ప్రధాని.

# బీజేపీయే మెజార్టీ సీట్లు గెలుస్తుంది...

**హుజూరాబాద్‌లో నమ్మినవాళ్లే మోసం చేశారు: ఈటల రాజేందర్**

**దేశాన్ని అన్ని రంగాల్లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్న ఈటల**

**ప్రపంచ దేశాలన్నీ మన ప్రధానికి రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నాయని వ్యాఖ్య**

**కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదన్న ఈటల రాజేందర్**

**కొత్తగా బాధ్యతలు చేపట్టిన ముఖ్యమంత్రికి అప్పుడే కళ్లు నెత్తికెక్కాయని విమర్శ**



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి బీజేపీ మెజార్టీ సీట్లు గెలుచుకుంటుందని ఆ పార్టీ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. నియోజ కవర్గంలో ఆయన జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఉదయం మహావీర్ హరిత వనస్థలి పార్కులో మార్నింగ్ వాకర్స్‌తో సమావేశమయ్యారు. ఆ తర్వాత పలు ప్రాంతాల్లో ఓటర్లను కలుస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశాన్ని అన్ని రంగాల్లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు. ప్రపంచ దేశాలన్నీ మన ప్రధానికి రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నాయని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలవాలని వారిని కోరారు. కేంద్రంలో మరోసారి నరేంద్ర మోదీ ప్రభుత్వమే రావాలని దేశమంతా కోరుకుంటోందన్నారు. రాష్ట్రంలోనూ మెజారిటీ సీట్లు బీజేపీయే గెలుచుకుంటుందని జోస్యం చెప్పారు. ఆర్థిక వ్యవస్థలో ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న మన దేశాన్ని మోదీ ప్రభుత్వం అయిదో స్థానానికి తీసుకువచ్చిందని... ఇప్పుడు మూడో స్థానానికి తీసుకు వచ్చేందుకు పని చేస్తోందన్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తీవ్రవాదుల దాడులు తగ్గాయన్నారు. పుల్వామా దాడి చేసిన వారిని సర్జికల్ స్ట్రైక్ చేసి హెచ్చరించారని తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలో భారత విద్యార్థులను క్షేమంగా తీసుకువచ్చారని గుర్తు చేశారు. 500 ఏళ్లుగా ఎదురు చూస్తున్న రామమందిర నిర్మాణం కల సాకారమైం దన్నారు. విజ్ఞతతో... ఆలోచించి ఓటు వేయాలని ఈటల రాజేందర్ కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని వ్యాఖ్యానించారు. 2019 కంటే ఈసారి వారికి మరిన్ని సీట్లు తగ్గుతాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో హుజూరాబాద్ నుంచి పోటీ చేశానని.. కానీ నమ్మినవారు తనను ఆగం పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ముఖ్యమంత్రికి అప్పుడే కళ్లు నెత్తికెక్కాయని విమర్శించారు. అధికారం ఉందని ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.

**ఈటల రాజేందర్‌తో మేకల కావ్య భేటీ**

జవహర్ నగర్ మున్సిపల్ చైర్మన్ మేకల కావ్య, నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డిలతో ఈటల రాజేందర్ గురువారం సమావేశమయ్యారు.

## రేవంత్ గెలుపు మంత్రం



-మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్‌లో టికెట్లు ఫుల్ ఫిల్ అయ్యాయి. మహబూబ్‌నగర్‌లో వంశీ, చేవెళ్లలో పట్నం మహేందర్ రెడ్డి కాంగ్రెస్‌కు ఉన్నారు. పార్టీలోకి సీఎం రేవంత్ నన్ను ఆహ్వానించలేదు. నేను కూడా ఏమీ మాట్లాడలేదు. కేవలం పరామర్శ కోసమే రేవంత్ మా ఇంటికి వచ్చాడు అని వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా.. బీజేపీ కేంద్ర పెద్దలపై జితేందర్ రెడ్డి ఎప్పటికప్పుడు సెటైర్లు వేస్తూనే ఉన్నారు. జితేందర్ రెడ్డి గతంలో బీజేపీ హైకమాండ్‌ను టార్గెట్ చేసి పలు సెటైరికల్ వీడియోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. ఇటీవల కూడా ఒక వీడియోను షేర్ చేయడంతో? బీజేపీ నేతలు ఖంగుతు న్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో బీజేపీ హైకమాండ్ జితేందర్ రెడ్డి సీటు నిరాకరించినట్టు తెలుస్తోంది.

## పొలిటికల్ హైడ్రామా.. కేసీఆర్‌కు షాకిచ్చిన ఆరూరి రమేష్



**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణలో రాజకీయాలు జెట్ స్పీడ్ వేగంతో మారిపోతున్నాయి. తాజాగా బీఆర్ఎస్ నేత ఆరూరి రమేష్ బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఆయన ఏ క్షణంలోనైనా ఢిల్లీకి వెళ్లి బీజేపీ పెద్దలను కలిసే అవకాశం ఉన్నట్టు సమాచారం. అయితే, ఆరూరి విషయంలో నిన్న(బుధవారం) హైడ్రామా జరిగింది. ఆరూరి బీజేపీలో చేరుతున్నాయనే సమాచారం రావడంతో ఆయన ఇంటికి బీఆర్ఎస్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ సహా పలువురు నేతలు వెళ్లారు. అనంతరం, నాటకీయ పరిణామాల మధ్య ఆరూరిని హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. అనంతరం, మాజీ సీఎం కేసీఆర్‌తో ఆరూరి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్‌తో ఆరూరి మాట్లాడినా ఆయన కాంప్రమైజ్ కాలేదు. దీంతో, ఆరూరి బీఆర్ఎస్‌ను వీడాలని నిర్ణయించుకున్నారు. ఇక, అంతకుముందే ఆరూరి.. బీజేపీ నేతలతో టచ్‌లోకి వెళ్లారు. ఈ నేపథ్యంలో బీజేపీ అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ కోసం ఆరూరి ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో బీజేపీ తెలంగాణ చీఫ్ కిషన్ రెడ్డిని ఏ క్షణంలోనైనా ఆరూరి కలిసే అవకాశం ఉంది. అనంతరం, ఆరూరి ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# మళ్లీ పోటీ చేయను.. మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్:** మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ పోటీ చేయనని.. ఇవే తనకు చివరి ఎన్నికలని తెలిపారు. పార్టీ మారనున్నారని వస్తున్న వార్తలను ఆయన కొట్టిపడేశారు. ప్రస్తుతం తన వయసు 71 సంవత్సరాలని.. ఈ సమయంలో పార్టీ మారే అవకాశం లేదన్నారు. పార్టీ మారుతున్నట్లు జరుగుతున్నదంతా అసత్య ప్రచారమని అన్నారు. కాగా మల్లారెడ్డి గురువారం కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కలిశారు. తన అల్లుడు మర్రి రాజశేఖర రెడ్డి, తనయుడు భద్రారెడ్డి కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో మల్లారెడ్డి పార్టీ మారుతున్నారం టూ మళ్లీ పుకార్లు గుప్పుమన్నాయి. దీనిపై ఆయన క్లారిటీ ఇచ్చారు. ఓ ప్రైవేటు కార్యక్రమంలో డీకేను కలిసినట్లు తెలిపారు. తన మిత్రుడుకి సంబంధించిన యూనివర్సిటీ కొనుగోలు కోసం మాట్లాడేందుకు మాత్రమే వెళ్యానట్లు పేర్కొన్నారు. ఓ మధ్యవర్తితో డీకేశివకుమార్ వద్దకు వెళ్లిన్నట్లు మల్లారెడ్డి చెప్పారు. రెండు రోజుల కింద కలిశానని.. ఇందులో ఎలాంటి రాజకీయం లేదన్నారు. శివకుమార్ తనకుకు మిత్రుడని పేర్కొన్నారు. తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని.. తమ కుటుంబ సభ్యులు వేరే పార్టీల నుంచి పోటీచేయరన్నారు. ఈ ఐదేళ్లు ప్రజాసేవ చేసి రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నారు.

**బీఆర్ఎస్‌కు బిగ్ షాక్!..**

**డీకే శివకుమార్‌తో మల్లారెడ్డి మంతనాలు**

మాజీ మంత్రి మల్లారెడ్డి కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకోవడంతో బీఆర్ఎస్ పార్టీలో కలకలం రేగుతోంది. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో మల్లారెడ్డి.. ఆయన అల్లుడు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి భేటీ అయ్యారు. బెంగళూరులోని ఓ హోటల్‌లో డీకే శివకుమార్‌తో మంతనాలు జరిపారు. రేపు ప్రియాంక గాంధీని కలిసేందుకు మల్లారెడ్డి కుటుంబ సభ్యులు అపాయింట్‌మెంట్ కోరారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు ఉన్నాయని మర్రి రాజశేఖర్ రెడ్డి కాలేజీకి చెందిన భవనాలను అధికారులు కూల్చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత మల్లారెడ్డి కాంగ్రెస్ లో చేరతారనే ప్రచారం జరిగింది. తప్పుడు ప్రచారమంటూ తీవ్రంగా ఖండించిన మల్లారెడ్డి.. తాను కాంగ్రెస్‌లోకి వెళ్లడం లేదంటూ, బీఆర్ఎస్‌లోనే ఉంటానని స్పష్టం చేశారు. ఇంతలోనే హఠాత్ పరిణామాలు శరవేగంగా మారిపోయాయి. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో మల్లారెడ్డి, ఆయన అల్లుడు భేటీ కావడం, మంతనాలు జరపడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. ప్రియాంక గాంధీ సమక్షంలో మల్లారెడ్డి కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు సమాచారం.

## కేసీఆర్ అన్న కొడుకు కన్నారావుపై కేసు నమోదు.. ఎందుకంటే?



**ఆదిభట్ల:** తెలంగాణలో భూ కబ్జాపై కాంగ్రెస్ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో మాజీ సీఎం కేసీఆర్ అన్న కొడుకు కన్నారావుతో పాటు మరో 38 మంది బీఆర్ఎస్ నేతలపై కేసులు నమోదు చేశారు పోలీసులు. దీంతో, ఈ భూ కబ్జా వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా అధిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ఎకరాల భూమిని కబ్జా చేసేందుకు కన్నారావు, అతడి గ్యాంగ్ ప్రయత్నించినట్టు బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఈ అంశంపై ఓఎస్ఆర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదే సమయంలో కన్నారావుతో పాటు 38 మంది బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేశారు. ఇక, బాధితుల ఫిర్యాదులో తమ భూమి ఫెన్సింగ్ తొలగించి హద్దు రాళ్ళు పెట్టినట్టు పేర్కొన్నారు. దీంతో, కన్నారావుతో పాటు అతని అనుచరులు బీఆర్ఎస్ నాయకులు 38 మందిపై 307,447,427.,436,148,149 ఐపీసీ సెక్షన్స్ కింద కేసులు నమోదు చేశారు. 38 మందిలో ముగ్గురని పోలీసులు రిమాండ్‌లోకి తీసుకోగా మరో 35 మంది పరారీలో ఉన్నట్టు తెలిపారు. కాగా, కేసు దర్యాప్తు చేస్తున్న క్రమంలో కన్నారవు బెంగుళూరులో ఉన్నట్టు పోలీసులు గుర్తించారు.

## తెలంగాణలో బీజేపీకి దూకుడు...



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కంటే బీజేపీ హవానే కొనసాగే అవకాశం ఉందని న్యూస్18 మెగా ఒపీనియన్ పోల్ సర్వే తెలిపింది. తెలంగాణలో 17 లోక్ సభ స్థానాలు ఉన్నాయి. బీజేపీ 8 సీట్లు గెలుచుకునే అవకాశాలు ఉన్నాయని ఈ సర్వే విశ్లేషించింది. కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 2, ఇతరులు (మజ్లిస్) పార్టీ 1 సీటు గెలుచుకునే అవకాశముందని ఈ సర్వే వెల్లడించింది. బీఆర్ఎస్ పార్టీకి 27 శాతం, ఇండియా కూటమికి 34 శాతం, బీజేపీకి 28 శాతం, ఇతరులకు 11 శాతం ఓటింగ్ షేర్ రావొచ్చునని పేర్కొంది. గత లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ 9, బీజేపీ 4, కాంగ్రెస్ 3, మజ్లిస్ 1 సీటులో గెలిచింది. ఇప్పుడు బీజేపీ సీట్లు రెండింతలు పెరిగే అవకాశముందని వెల్లడింది. కాంగ్రెస్ మూడు సీట్లు పెంచుకుంటుందని, అదే సమయంలో బీఆర్ఎస్ తన ఏడు సీట్లను బీజేపీ, కాంగ్రెస్‌లకు పోగొట్టుకోనుందని ఈ సర్వే ఫలితాలు వెల్లడించాయి. కర్ణాటకలో 28 లోక్ సభ స్థానాలు ఉండగా బీజేపీ 25, ఇండియా కూటమి 3, అసోంలో 14 సీట్లకు 14 బీజేపీ, రాజస్థాన్‌లో 25 సీట్లకు 25 బీజేపీ, ఉత్తరాఖండ్‌లో 5 సీట్లకు ఐదు బీజేపీ గెలుచుకునే అవకాశాలు ఉన్నాయని న్యూస్18 మెగా ఒపీనియన్ పోల్ సర్వే వెల్లడించింది.

## పార్లమెంట్ ఎన్నికల్లో మనదే గెలుపు



-మొదటి పేజి తరువాయి

చేయడంపై కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు. నేతలతో చర్చించిన కేసీఆర్.. పార్టీ అభ్యర్థిని ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఎవరనే విషయాన్ని గులాబీ బాస్ అతి త్వరలోనే ప్రకటించే అవకాశం ఉంది. ఇక గత లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసిన నగేష్ ఇటీవలే బీజేపీలో చేరారు. దీంతో బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ అయిన సోయం బాపురావును కాదని కాషాయ పార్టీ నగేష్‌కు టికెట్ కూడా కేటాయించింది. ఈ నేపథ్యంలో ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు టికెట్ ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఆయనకు గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వలేదు. లోక్ సభ టికెట్ కేటాయిస్తామని అధిష్టానం హామీ ఇచ్చింది. ఈ క్రమంలో తనకు టికెట్ రాదనే నగేశ్ పార్టీ వీడి బీజేపీలో చేరినట్లుగా సమాచారం.

**ఇప్పటి వరకు బీఆర్ఎస్ ప్రకటించిన పార్లమెంటు స్థానాలు**

1)ఖమ్మం -నామా నాగేశ్వర్ రావు
2) మహబూబాబాద్ -(ఎస్ .టి )మాలోత్ కవిత
3) కరీంనగర్ -బోయినిపల్లి వినోద్ కుమార్
4 )పెద్దపల్లి(ఎస్ .సి ) -కొప్పుల ఈశ్వర్
5 )మహబూబ్ నగర్ -మన్నె శ్రీనివాస్ రెడ్డి
6)చేవెళ్ల -కాసాని జ్ఞానేశ్వర్
7)వరంగల్ (ఎస్ .సి )-డాక్టర్ కడియం కావ్య
8 )జహీరా బాద్ -గాలి అనిల్ కుమార్ .
9) నిజామాబాద్ - బాజిరెడ్డి గోవర్ధన్

## గ్రూప్-1 దరఖాస్తు గడువు పొడిగింపు

**హైదరాబాద్:** తెలంగాణ గ్రూప్-1 పరీక్ష దరఖాస్తు చేసుకునేందుకు గడువును పొడగించినట్లు టీఎస్‌పీఎస్సీ పేర్కొంది. మరో రెండు రోజులు దరఖాస్తు చేసుకునేందుకు గడువును పొడిగించినట్లు బుధవారం టీఎస్‌పీఎస్సీ ఓ ప్రకటనలో తెలిపింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 భర్తీకి అభ్యర్థుల దరఖాస్తు గడువు.. అధికారికంగా నేటితో ముగియనుంది. ఈ నేపథ్యంలో టీఎస్‌పీఎస్సీ మరో రెండు రోజులు గడువు పెంచింది. మొత్తం 563 పోస్టులకు ప్రభుత్వం నోటీఫికేషన్ విడుదల చేయగా.. మార్చి 13వ తేదీ వరకు సుమారు 2.70 లక్షల మంది గ్రూప్-1 పరీక్షకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది.

## రుణాలివ్వడం సామాజిక బాధ్యతగా గుర్తించాలి



-మొదటి పేజి తరువాయి

మాట్లాడుతూ... రైతులు, నిరుద్యోగులకు రుణాల ఇచ్చే విషయంలో బ్యాంకర్లు ఆస్తులను తప్పనిసరిగా తాకట్టు పెట్టుకోవడం సరైంది కాదన్నారు. వ్యాపారంలో విఫలమైన ఈము రైతులకు రుణాల చెల్లింపులో వన్ టైం సెటిల్మెంట్ చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలకు అధిక రుణాలు ఇవ్వాలన్నారు. వచ్చే అయిదేళ్లలో డ్వాక్రా సంఘాల మహిళలకు లక్ష కోట్ల రుణాలు ఇస్తామన్నారు. మహిళలకు ఇచ్చే వడ్డీలేని రుణాల డబ్బులను బ్యాంకర్లకు ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. తెలంగాణ ధనిక రాష్ట్రమని... కాబట్టి బ్యాంకర్లు వ్యాపారాలను ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రంలో అన్ని రకాల వనరులు అందుబాటులో ఉన్నాయని... ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

## సంపాదకీయం


# కలవరపెడుతున్న ఎర్ర సముద్రం

ప్రపంచ నౌకా వాణిజ్యంలో కీలకమైన ఎర్ర సముద్రం ద్వారా ప్రయాణం సాగించే వాణిజ్య నౌకలపై హూతీ తిరుగుబాటుదారుల దాడులు అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలను తీవ్రంగా కలవరపరుస్తున్నాయి. అగ్రరాజ్యం అమెరికా.. యుద్ధానికి దిగింది. యెమెన్‌లోని హౌతి తిరుగుబాటుదారుల స్థావరాలపై బాంబుల వర్షాన్ని కురిపించింది. సుదీర్ఘ విరామం తరువాత అమెరికా ప్రత్యక్ష యుద్ధానికి దిగడం, అది కూడా మధ్య తూర్పు దేశంపై కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. బ్రిటన్ సహా వివిధ దేశాల సహకారంతో ఈ దాడులకు పూనుకుంది అమెరికా. బ్రిటన్, ఆస్ట్రేలియా, బహ్రెయిన్, కెనడా, నెదర్లాండ్స్ దేశాలు.. ఈ దాడుల్లో అమెరికా సైన్యానికి తమవంతు సహాయ, సహకారాలను అందిం చాయి. త్వరలో భారత్ కూడా తన నిర్ణయాన్ని ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడినట్టయింది. ఈ దేశంలోని హౌతి తిరుగుబాటుదారుల స్థావరాలపై వైమానిక దాడులను ప్రారంభించినట్లు ఆ దేశాధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. సముద్ర మార్గాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకుంటూ భయభ్రాంతులకు గురి చేస్తోన్న హౌతి తిరుగుబాటుదారుల స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు వైట్ హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది. కొద్ది రోజులుగా ఆసియా సహా పలు పాశ్చాత్య దేశాలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోన్నారు యెమెన్‌లోని హౌతి తిరుగుబాటుదారులు. యెమెన్‌కు ఆనుకుని ఉన్న ఎర్ర సముద్రంపై పట్టును సాధించారు. ఈ మార్గంలో తిరుగాడే నౌకలను తమ ఆధీనంలో తెచ్చుకుంటోన్నారు. సిబ్బందిని అపహరిస్తోన్నారు. ఇటీవలే భారత్‌కు చెందిన నౌకను కూడా హౌతీ రెబెల్స్ స్వాధీన పర్చుకున్న విషయం తెలిసిందే. ప్రపంచాన్ని చుట్టుముట్టిన ఆర్థిక మాంద్యానికి తోడు సరకుల రవాణా వ్యవస్థను హూతీలు దెబ్బ తీయడం వల్ల ద్రవ్యోల్బణం మరింతగా విజృంభిస్తుందని ఆర్థికవేత్తలు ఆందోళన చెందుతున్నారు. సంక్షుభిత గాజాపై ఇజ్రాయెల్ యుద్ధానికి ప్రతీకారంగా ఎర్ర సముద్రంలో దాడులు చేస్తున్నామని హూతీలు ప్రకటించారు. హూతీలను నిరోధించి ఎర్ర సముద్రం ద్వారా నౌకా రవాణాను సురక్షితం చేయడానికి అమెరికా, యుకె మిలిటరీ దాడులను ఉధృతం చేసినా హూతీలు వెనక్కి తగ్గడం లేదు.ఎర్ర సముద్ర నౌకలపై దీర్ఘ కాల దాడుల ఫలితంగా ప్రపంచంలోని అనేక దేశాల్లో ఆయిల్, గ్యాస్, బియ్యం, గోధుమలు వంటి నిత్యావసరాల ధరలు మరింతగా పెరిగి పేద దేశాల్లో ఆకలి చావులు కూడా సంభవిస్తాయని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. అయినా పెద్దన్నలా వ్యవహరించే అగ్ర రాజ్యాలు గాజా సంక్షోభాన్ని పరిష్కరించడానికి బదులు హూతీలపై దాడులు చేయడం అగ్నికి ఆజ్యం పోయడమేనని వారు అంచనా వేస్తున్నారు. హూతీల దాడుల ఫలితం ప్రస్తుతం కొన్ని దేశాలకే పరిమితమైనా ముందు భారత్‌తో సహా అన్ని దేశాలు పెరిగే ధరలతో సతమతంకాక తప్పదని ఆర్థికవేత్తలు ప్రమాద ఘంటికలను మోగిస్తున్నా పెద్ద దేశాల పాలకులు మేల్కోవడం లేదు. ప్రపంచ వాణిజ్యంలో కీలకమైన ఎర్ర సముద్రంలో ఇప్పటి దాకా 40 వాణిజ్య నౌకలపై దాడులు జరిగాయి.ఉద్యోగాలు చేయడమంటే ప్రాణాలతో చెలగాటమేనని నౌకల సిబ్బంది చెబుతున్నారు. నౌకల యజమానులు కూడా పెరిగిన కార్గో బీమా రేట్లతో ఎర్ర సముద్రం పేరు చెబితేనే వణికిపోతున్నారు. యూరపు, ఆసియా, ఆస్ట్రేలియాల మధ్య సూయజ్ కెనాల్, ఎర్ర సముద్రం ద్వారా ప్రయాణం దగ్గరి దారి అని ప్రపంచానికి తెలుసు. ఇలా కాకుండా మరో రూటులో ప్రయాణం మరింతగా ఖర్చులు పెంచుతుంది. ప్రపంచ వాణిజ్యంలో 15 శాతం నౌకాయానం ఎర్ర సముద్రం ద్వారానే జరుగుతుందంటే ఈ దారి ప్రాముఖ్యత ఏమిటో అర్థమవుతుంది. గడిచిన రెండు రోజులుగా హూతీ తిరుగుబాటుదారులు అమెరికా యుద్ధ నౌకలపై క్షిపణులు, డ్రోన్ల సాయంతో చేస్తున్న దాడులకు అమెరికా దళాలు ఎదురు దాడి చేసి డ్రోన్లను, క్షిపణులను ధ్వంసం చేశాయి. ఎంఎస్‌సి స్కై అనే వాణిజ్య నౌకపై కూడా హూతీలు భీకర దాడులు చేయడంతో సముద్రం మరింతగా ఎరుపెక్కింది.ఆ నౌక సిబ్బంది సాయం కోరడంతో భారత నౌకాదళానికి చెందిన ఐఎన్‌ఎస్ కోల్‌కతా ఎర్ర సముద్రానికి యుద్ధ ప్రాతిపదికగా చేరుకొని నౌకలోని 23మంది సిబ్బందిని కాపాడారు. ఇలాంటి సంఘటనలు అక్కడ నిత్యకృత్యంగా మారాయి. హూతీల దాడుల కారణమో మరేమిటో తెలియదు గాని ఎర్ర సముద్రం అడుగున నిర్మించిన మూడు డేటా కేబుల్స్ తెగిపోయి అంతర్జాతీయంగా 25శాతం డేటా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడినట్లు టెలికం సంస్థలు ప్రకటించాయి. ప్రపంచంలోని దిగ్గజ సంస్థలైన అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా వంటి కంపెనీలు లక్షల కోట్లతో ఈ కేబుల్స్‌ను నిర్మించాయి. ప్రపంచ కమ్యూనికేషన్‌కు కీలకమైన ఇంటర్‌నెట్‌కు ఈ కేబుల్సే కీలకం. ఇటీవలి కాలంలో ఇంటర్‌నెట్ అంతరాయాలకు కేబుల్స్ తెగిపోవడం కూడా ఒక కారణంగా టెలికాం సంస్థలు చెబుతున్నాయి. హూతీల దాడుల ప్రభావం ఇలా బహుముఖంగా వుండడం కూడా ప్రపంచాన్ని కలవరపరిచే అంశంగా చెప్పవచ్చు.ఇప్పటికే హూతీల దాడుల వల్ల ఒక ట్రిలియన్ డాలర్ల వాణిజ్యం దెబ్బ తిన్నదని అంచనా. దాడుల భయంతో కార్గో ఇన్సూరెన్స్‌ను కూడా కంపెనీలు 0.6 నుంచి 2 శాతానికి పెంచాయి. దీనివల్ల షిప్పింగ్ ఛార్జీలు కూడా 100 నుంచి 150 శాతం పెరిగాయి. ఎగుమతులు, దిగుమతుల వ్యయం పెరగడంతో అనేక దేశాల్లో నిత్యావసర వస్తువులతో పాటు వివిధ రంగాల వినియోగ వస్తువులు కూడా పెరుగుతున్నాయి. ఆర్థిక మాంద్యంతో ఉపాధి పోవడం, సరకుల ధరలు పెరగడంతో అన్ని వర్గాలకు జీవన వ్యయం భారంగా మారుతున్నది. యుద్ధాలను నివారించే ఐక్యరాజ్య సమితి వంటి సంస్థలు ఎర్ర సముద్రం సంక్షోభానికి తాత్కాలిక పరిష్కారాలు కనుగొనే బదులు అసలు మూలాన్ని గుర్తించి ఆ దిశగా శాశ్వత పరిష్కార ఆలోచించకుంటే అన్ని దేశాలకు ముమ్ముందు ఆర్థిక గండాలే.

# శత వసంతాల మాలపల్లి

గాంధేయ వాదిగా, న్యాయవాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య యోధుడుగా, ఉద్యమ నాయకునిగా, స్త్రీ విద్య ప్రోత్సాహికునిగా, కాంగ్రెస్ నేతగా, దళిత జనోద్ధార కునిగా, ప్రధానంగా తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా ఉన్నవ లక్ష్మీనారాయణ తెలుగు వారికి సుపరిచితుడే. ముఖ్యంగా నాటి సాంఘిక దురాచారాలను ప్రతిబింబించే, మాలపల్లి నవల నాడు ఒక సంచలనమే.సాంఘిక, ఆర్థిక అసమానతలను తొలగించి, కులవ్యవస్థను నిరసించి, అందరూ సమానులే అన్న భావనతో, అగ్రవర్ణాలు, హరిజనులు అందరూ కలసి మెలసి ఉండాలని కోరుకుంటూ, మాలపల్లి అనే విప్లవాత్మ కమైన నవలను రవించడం, తన దృక్పథానికి మద్దతుగా, సహ పంక్తి భోజనాలు నిర్వహించడం ఆ రోజులలో సాహసమే. మాలపల్లి తెలుగు సాహితీ చరిత్రలోనూ, సామాజిక దృక్పథంలోనూ ఒక నూతన ఒరవడిని సృష్టికి, చర్చోప చర్చలకు కారణభూతమైంది. ఒక దళిత కుటుంబం సమాజంలో కలిసి మెలసి ఉండడానికి చేసే.ప్రయత్నం, సదరు ప్రయత్నంలో ఎదురైన చేదు అనుభవాలు, ఆ అనుభవాలతో రాటుదేలిన వ్యక్తులు చైతన్యమై సంఘటితమై సమాజంలో నిర్లక్షం చేయబడ్డ తమ ఉనికి కోసం, మెరుగైన స్థానం కోసం చేసే పోరాటాలు వంటి అంశాలతో మాలపల్లి నవలలోని పాత్రలు ఉదాత్తంగా చిత్రీకరించ బడ్డాయి. సామాజిక మార్పు కోసం బలహీన దళిత, పీడిత వర్గాలు చైతన్యంతో సుసంఘటితం కావాలని, పోరాటా లకు సిద్దపడాలని మాలపల్లి ప్రబోధించింది. 1922లో పల్నాడు పుల్లరి సత్యా గ్రహంలో పాల్గొని అరెస్టయి రాయవెల్లురు జైలుకు ఉన్నవ లక్ష్మీనారాయణ తరలించ బడిన సమయం లోనే అక్కడే తన లక్ష్య సాధనకై విప్లవాత్మకమైన తెలుగు నవలా సాహిత్యంలో చిరస్మరణీయమైన 'మాలపల్లి' నవలను ఆయన రచించారు. మాలపల్లి నవల దళిత కుటుంబాన్ని ప్రధాన కథాశంగా రచించిన తొలి రాజకీయ నవల. 1922 లో మాలపల్లి నవలను బెల్లంకొండ రాఘవరావు ముద్రించగా, మద్రాసు ప్రభుత్వం మాలపల్లి నవలపై నిషేధం విధించింది. రాజకీయ వాతావర ణాన్ని, గాంధీ మహాత్ముని ఆశయా ల్ని, తెలుగువారి జీవన విధానాన్ని ప్రతిబింబించిన నవల మాలపల్లి. ఆ నవలలో సాంఘిక దురాచారాలు, జాతీయ సత్యాగ్రహ ఉద్యమా లు, వర్ణ , వర్గ వ్యత్యాసాలు తదితర ఆ నాటి పరిస్థితులను కల గలిపి, కళ్ళకు కట్టినట్లు ఉన్నవ చిత్రించడం విశేషం. ఆనాడు హరిజనుల కుటుంబ గాథను ఇతివృత్తంగా ఎన్నుకొని నవల వ్రాయడమే సాహసం.






1926 లో మద్రాసు శాసన మండలిలో మాలపల్లి నిషేధంపై చర్చలు జరగడం, 1928 లో కొన్ని మార్పులతో మాలపల్లి ప్రచురణకు తిరిగి అనుమతి లభించడం, మద్రాసు ప్రభుత్వం ఆంధ్ర విశ్వ విద్యాలయం మాలపల్లిని ప్రచురించి, ఆ నవలను పాఠ్య గ్రంథంగా ఎంపిక చేయడం, 1936 లో మద్రాసు ప్రభుత్వం మాలపల్లి నవలపై రెండోసారి నిషేధం తెలిపి ఆ నవలను పాఠ్యగ్రంథంగా తొలగించడం, 1937లో చక్రవర్తుల రాజగోపాలా చారి మద్రాసు ప్రధానిగా ఎన్నికైనప్పుడు తొలి కాంగ్రెసు మంత్రి వర్గంచే మాలపల్లి నవలపై నిషేధపు ఉత్తర్వులను రద్దు చేయించడం క్రమానుగతంగా జరిగి పోయాయి. సామాన్య ప్రజల సంక్షేమం, అభ్యుదయాన్ని కోరే కవిత్వం ప్రజలకు సులభంగా అర్థమయ్యే వాడుక భాషలో ఉండాలన్న లక్ష్యంతో మాలపల్లి నవలలో చరమగీతం, సమతా ధర్మం అనే రెండు గేయ కవితల్ని సామాన్య ప్రజలకు అర్థమయ్యే నిత్య వాడుక భాషలో జానపద గేయ రీతుల్లో రచించాడు. ఆ నవలకు కాశీనాథుని నాగేశ్వరరావు పీఠిక వ్రాస్తూ, "ఆంధ్ర సాహిత్య హృదయ పరిణామాన్ని గ్రహించ డానికి మాలపల్లి ఉత్తమ కావ్యం అని, తెనుగు మాటలు, తెనుగు దేశము, తెనుగు హృదయము, తెనుగు సంకల్పము, మాలపల్లి నవలకు అనిర్వచనీయ ప్రతిభను సమకూర్చాయి" అని కొనియా డాడు. అందుకే తెలుగు సాహిత్యం లో వచ్చిన తొలి విప్లవ నవలగా గుర్తింపు పొందింది.ఆయన సాహిత్యం ద్వారా హరి జనోద్ధరణకు కృషి చేశాడు. గుంటూరులో శ్రీ శారదా నికేతన్ ను స్థాపించి, స్త్రీ విద్యను ప్రోత్సహించాడు. కందుకూరి వీరేశలింగం పంతులు అధ్యక్షతలో తొలి వితంతు వివాహం జరిపించిన సంస్కర్తగా నిలిచాడు. రష్యాలో 1917లో జరిగిన బోల్షవిక్ విప్లవం వల్ల స్ఫూర్తి పొందిన మొదటి తెలుగు కవి ఉన్నవ. కూలీల పక్షం వహించి కవులు రచనలు చేయడా నికి ప్రేరణ నిచ్చింది సదరు రష్యా విప్లవ ప్రభావమే. ఉన్నవ... మాలపల్లి, నాయకురాలు, బుడబుక్కల జోస్యం, స్వరాజ్య సోది, భావ తరంగాలు తదితర రచనలు చేశాడు. గాంధేయ వాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య యోధు నిగా తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా కీర్తి పొందిన ఉన్నవ లక్ష్మీనారాయణ గుంటూరు జిల్లా అప్పటి సత్తెనపల్లి తాలూకా వేములూరు పాడు గ్రామంలో 1877 డిసెంబరు 4న జన్మించి, 1958 సెప్టెంబరు 25 న మరణించాడు.

# మహామహోపాధ్యాయ వెంకటరత్నం పంతులు

కొక్కొండ వెంకటరత్నం పంతులు (మార్చి 14, 1842 - డిసెంబరు 14, 1915) కవి, నాటక రచయిత, పత్రికా సంపాదకులు, ఉపాధ్యాయులు, సంగీతజ్ఞులు. గ్రాంథికమే మాట్లాడేవారు. "మహామహోపాధ్యాయ" బిరుదు పొందిన ఆధునికాంధ్రులలో రెండవ వ్యక్తిగా ఘనత వహించారు. "ఆంధ్రభాషా జాన్సన్" అనే గౌరవం కూడా పొందారు. ఆంధ్ర వాఙ్మయంలో నవయుగ ప్రవర్తక త్రయం (చిన్నయసూరి, వెంకట రత్నము, వీరేశలింగము) లో కొక్కొండ మధ్యమ స్థానాన్ని ఆక్రమించారు.ఇరవై రెండు సంవత్సరాలు మద్రాసు రాజధాని కళాశాలలో, ఎనిమిది సంవత్సరాలు రాజమండ్రి కళాశాలలో తెలుగు పండితులుగా పనిచేసారు. అయన 1871 లో 'ఆంధ్రభాషా సంజీవిని'అనే పత్రికను స్థాపించి 20 సంవత్సరాలు నడిపారు. చెన్నైలో ఆంధ్రులచే నడుపడిన పత్రికలో అదే మొదటిది పత్రిక. ఆ తర్వాత 'హాస్యవర్ధని' అనే పత్రికను నడిపారు. హిందూ శ్రేయోభివర్ధనీ సభను స్థాపించి, ఆంధ్ర భాషలో వక్తృత్వం, ఉపన్యాస పద్ధతి నెలకొల్పి వాటిద్వారా ఆర్యమత ప్రచారం చేశారు. శ్రవ్యకావ్యాలను, 5 రూపకాలను, అజామీళోపాఖ్యానం అనే యక్షగానమును రచించారు. ఆయన అనువదించిన ఐదు రూపకాలలో నరకాసుర విజయ వ్యాయోగం (1872), ధనుంజయ విజయ వ్యాయోగం (1894), ఆంధ్ర పసన్న రాఘవం (1897) కేవలం మూడు మాత్రమే ముద్రించ బడ్డాయి. 'పౌండరీకం' అనే భాణము, శ్రీమతి బాధవం అనే నాటకం ముద్రితం కాలేదు. సంస్కృత నాటకాలను అనువదించడంలో పద్యానికి పద్యం, గద్యానికి గద్యం వరుసగా వ్రాసే పద్ధతిని ఆయనే ఏర్పరచారు. ఈ పద్ధతి నేటికీ అవలంభించ బడుతోంది. నరకాసుర విజయ వ్యాయోగం రెండవ సంస్కృతాంధ్రనువాదమైనా, లభ్యమైన వాటిలో నరకాసుర విజయ వ్యాయోగమే మొదటి సంస్కృతాంధ్రానువాదంగా పేర్కొన బడుతుంది.




ఆయన 1843 మార్చి 24న నరసింగరావు పంతులు, రామాంబ దంపతులకు వినుకొండలో జన్మించారు. తండ్రి 1845లో మరణించగా, వెంకటరత్నం సంస్కృతాంధ్ర గ్రంథములు ఇంటివద్దనే చదువుతూ ఇంగ్లీషు పాఠశాలలో చదివారు. 1855లో మేనరిక వివాహం జరిగింది.15వ ఏటనే గుంటూరు కలెక్టరు కచ్చేరీలో గుమాస్తాగా ఉద్యోగంలో చేరారు. 1856లో మొదటిసారి చెన్న పట్టణం వెళ్ళారు. 1856 కంపెనీ సర్కారు సర్వే పార్టీలో ఉద్యోగానికి దరఖాస్తు చేయగా సేలంలోని సర్వే పార్టీలో ఉద్యోగం వచ్చింది. తరువాత కోయం బత్తూరు దగ్గరలోని పాల్ఘాట్ వెళ్లి అక్కడ తెలుగు పాఠశాల పెట్టారు. అందులో కన్నడం, తమిళం కూడా బోధించేవారు. కోయంబత్తూరులో నారాయణ అయ్యర్ వారి వద్ద సంగీతం నేర్చుకున్నారు. 1864లో ఉడుపి యాత్రలో తల్లి మరణించింది. 1863లో సర్వే పార్టీ మూసివేసిన తరువాత 1866లో చెన్నపట్టణం రెవెన్యూ బోర్డులో ఉద్యోగం చేశారు. 1870లో చెన్న పట్టణంలో హిందూ ప్రొప్రయటరీ స్కూలులో తెలుగు పండితులుగా చేరారు. 1870 సంవత్సరములో "హిందూ శ్రేయోభి వర్ధనీ సమాజం"ను స్థాపించి దానిలో విద్యార్థులను, ఉపాధ్యాయులను, ఉద్యోగస్తులను సమావేశ పరచి ఒకొక్కసారి ఒకొక్క విషయంపై ఉపన్యాసం చేసేవారు. 1871లో "ఆంధ్ర భాషాసంజీవని" పత్రిక స్థాపించారు. అందులో పత్రికా లక్షణాల గురించి, పత్రికా సంపాదకుల లక్షణాల గురించి పద్యాలు వ్రాసేవారు. ఆ పత్రికలో ఇంగ్లీషు పత్రికల లాగా సంపాదకీయాలు ప్రారంభించారు. 1871 నుండి 1883 వరకూ, తరువాత మళ్ళీ 1892 నుడీ 1900 వరకూ ఆ పత్రిక నడిచింది. బందరు నుండి ప్రచురించ బడే "పురుషార్థ ప్రదాయిని" పత్రిక 1872 జూలై సంకలనంలో కొక్కొండ స్థాపించిన ఆంధ్ర భాషా సంజీవని గూర్చి ప్రశంసిస్తూ ఇంగ్లీషులోను తెలుగులోనూ సమీక్షలు రాశారు. పత్రికలో ప్రచురించ బడిన ముఖ్య విషయాలను ఇంగ్లీషు ప్రభుత్వ ట్రాన్సలేటర్ లెఫ్టినెంట్ కర్నల్ లేన్ దొర ఇంగ్లీషులోకి తర్జుమా చేసి ప్రతినెలా మద్రాసు ప్రభుత్వానికి నివేదికలు పంపించే వారు. 1874 నవంబరులో ఆంధ్రభాషా సంజీవని పత్రికలో "సంజీవిని సమాచారమ"నే పేరుతో దేశ పరిపాలన వ్యవహారాల గురించి 16 ప్రశ్నలు రాశారు. ఈ ప్రశ్నలు తమ పాఠకులు చదివి తమ అభిప్రాయాలను కారణాలు ఉదాహరణలు వ్రాసి పంపమని పత్రికాధిపతి కోరారు. ఆ 16 ప్రశ్నలనూ గూడా ప్రభుత్వ ట్రాన్సలేటర్ కర్నల్ లేన్ దొర ఇంగ్లీషులోకి తర్జుమా చేసి ప్రభుత్వానికి పంపారు. ఆ 16 ప్రశ్నలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య చరిత్ర 1874 నవంబర్ మొదటి సంకలనములో 58వ చారిత్రక పఠముగా ఉంది.

ఆంధ్రభాషా సంజీవిని గూర్చి తిరుమల రామచంద్ర వ్యాసం 1986లో వ్యాసం రాశారు. 1874 అక్టోబరులో స్థాపించిన కందుకూరి వీరేశలింగం వివేకవర్ధని పత్రిక ఆంధ్ర భాషాసంజీవనికి పోటీ పత్రికగా ఉండేది. 1871లో కందుకూరి వీరేశలింగం, కొక్కొండ వెంకటరత్నంను ప్రశంసిస్తూ వ్రాసిన లేఖ 1951, జూలై నెల భారతి ప్రచురణలో నిడదవోలు వెంకటరావు ప్రచురించారు. కానీ 1874 నుంచీ వివేకవర్ధనిలో కందుకూరి వీరేశలింగం కొక్కొండ సంజీవని పత్రికపై విమర్శలు ప్రచురించటం ప్రారంభించారు. 1875లో వెంకటరత్నం "హాస్యవర్ధని" స్థాపించారు. 1876లో కందుకూరి వీరేశలింగం "హాస్య సంజీవని" ప్రచురణ ప్రారంభించారు. ఆవిధంగా కొక్కొండ, కందుకూరిల మధ్య వ్యంగ్య వాదోపవాదాలు కొనసాగుతూ వుండేవి. 1877లో కొక్కొటండ వెంకటరత్నం మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో తెలుగు పండితుడిగా నియమింప బడ్డారు. 1890లో ప్రెసిడెన్సీ కాలేజీలో కొక్కొండ ఆంధ్రభాషావర్ధని స్థాపించారు. బ్రిటిష్ ప్రభుత్వం కేవలం సంస్కృత పండితులకే ఇచ్చే "మహామహోపాధ్యాయ" బిరుదును 1907లో కొక్కొండ వెంకటరత్నం అందుకున్నారు. ఆ బిరుదు అందుకున్న "ప్రప్రథమ ఆంధ్ర పండితుడు" ఆయనే. రాజమండ్రిలో జరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు సమావేశాలలో 1912 ఏప్రిల్ 23వ తేదీన, 1913 ఏప్రిల్ 22 తేదీన జరిగిన సమావేశాలకు కొక్కొండ వెంకట రత్నం అధ్యక్షత వహించారు. ఆయన రచించిన మహాశ్వేత (1867) తెలుగులో తొలి నవలగా కొంతమంది భావిస్తున్నారు. కొక్కొండ 1915, డిసెంబర్ 14వ తేదీన మరణించారు.

## కాలుష్య నియంత్రణ సామాజిక బాధ్యత

భౌతిక వ్యవస్థలు లేదా జీవ క్రియలకు అస్థిరత, అసమానత, హాని లేదా అసౌకర్యం కలిగించే విధంగా కలుషితాలను పర్యా వరణంలోకి విడుదల చెయ్యటాన్ని కాలుష్యం అంటారు.నిప్పును పుట్టించటాన్ని నేర్చుకున్న శిలాజ సంబంధిత కాలం నుండి కూడా పర్యావరణం పై మానవాళి ప్రభావం కొంతవరకు ఉంది. మానవ వ్యర్థాలు నదులు లేదా నీటి వనరులను కొంత మేరకు కలుషితం చేసాయి. మధ్య కాలాల చివరిలో జనాభా పెరిగి , పట్టణాలలో ఎక్కు వగా కేంద్రీకృతం అవ్వటం వలన తయారుగా ఉన్న కాలుష్యానికి ఎక్కువగా ఆస్కారం ఇచ్చింది.కొన్ని ప్రాంతాలలో వాయు కాలుష్యం స్థాయిలు ఆరోగ్య సంబంధ విషయాలుగా గుర్తించబడ్డాయి , నివాస ప్రాంతాలలో నీటి కాలుష్యం శుద్ధి చెయ్యని మానవ వ్యర్థాల నుండి వ్యాధుల వ్యాప్తికి ఒక ప్రధాన మధ్యవర్తి. హద్దులు లేని వాతావరణం యొక్క స్వభావం , మహాసముద్రాల అనివార్యత భూతాపం యొక్క విషయంతో పాటుగా కాలుష్యాన్ని ఒక గ్రహ స్థాయిలో అమలు చెయ్యటానికి కారణం అయ్యింది.వాయు కాలుష్యం ముఖ్యంగా సరైన వెలుతురు కావలిసిన, కర్రను కాల్చటం ప్రక్రియ ద్వారా వచ్చిందే. శుభ్రమైన త్రాగే నీటి వనరులు విస ర్జితాల ద్వారా కలుషితం అవ్వటం లేదా విషపూరితం కావడం చాలా సులువుగా మరణాలకి కారణం అయ్యింది , కలుషితం అయ్యే ప్రక్రియ సరిగా అర్ధం చేసుకో బడలేదు. చాలా ఎక్కువగా విసర్జి తాల ద్వారా జరిగిన కలుషితం , కాలుష్యం ప్రధాన కారణాలు అయ్యాయి. ఇంగ్లాండుకి చెందిన రాజు ఎడ్వర్డ్ ×... 1272లో లండన్లో ఒక చట్టం చెయ్యటం ద్వారా సముద్ర - బొగ్గును మండించటాన్ని నిషేధించాడు. ఇంగ్లాండ్ లో వాయు కాలుష్యం ఒక పెద్ద సమస్యగా మారిపోయింది, 1858లో థేమ్సా గొప్ప దుర్వాసనతో ఒక ప్రాచీన నీటి నాణ్యత సమస్యలను నమోదు చేసింది, ఇది తరువాతి కాలంలో లండన్ మురుగునీటి వ్యవస్థ నిర్మించటానికి కారణం అయ్యింది. అణుయుద్ధం యొక్క పరిణామాలు , పరీక్షలు రేడియోధార్మికత ప్రభావాన్ని ప్రస్ఫుటం చెయ్యటంతో రెండవ ప్రపంచ యుద్ధం తరువాత కాలుష్యం ఒక ప్రధాన విషయంగా అయ్యింది. తరువాత 1952లో లండన్ లో ఒక సాంకేతికమైన ఘోర ప్రమాదం అయిన గొప్ప పొగమంచు కనీసం 8000 మంది ప్రజలను చంపివేసింది. ఈ సామూహిక సంఘటన పరిశు భ్ర వాయు చట్టం, 1956 వంటి కొన్ని ప్రధాన ఆధునిక పర్యావరణ చట్టాలకు కారణం అయ్యింది. పర్యావరణ కాలుష్యంనకు పారిశ్రామిక విప్లవం జన్మను ఇచ్చింది. గొప్ప కర్మాగారాల ఉద్భవం , అధిక ప్రమాణాలలో బొగ్గు , ఇతర శిలాజ ఇంధనాల వినియోగం మొదలైనవి ఊహిం చని విధంగా వాయు కాలుష్యం నకు కారణం అయ్యాయి.

# సీసీ రోడ్డు వేశారు.. నీళ్లు పట్టడం మరిచారు.!





**వాస్తవ నేస్తం,లోకేశ్వర:** మండలం కనకాపూర్ గ్రామంలో గత వారం రోజుల క్రింద ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి గ్రామంలో సీసీ రోడ్డు వేశారు. కానీ, దానికి మళ్ళీ తిరిగి చూసే నాథుడే కరువు అయ్యారు. కనకాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణం చేశారు కానీ వేసిన సీసీ రోడ్డుకు 10,15 రోజుల వరకు సీసీ రోడ్డుపై కట్టలు కట్టి క్యూరింగ్ చేపట్టాలి, అలా చేపడితేనే రోడ్డు నాణ్యతగా ఉంటుంది. కనకాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో బస్టాండు నుండి మహాలక్ష్మి ఆలయం వరకు గల రోడ్డు మాత్రం అలా క్యూరింగ్ కావడం లేదు. ఇంత వరకు రోడ్డు వేసి వారం రోజులు గడుస్తున్న కూడా క్యూరింగ్ జరగకపోవడంతో రోడ్డు వేశామా అంటే వేశాం అన్నట్లుగా రోడ్డు వేసి నిర్లక్ష్యంగా వదిలేశారు. క్యూరింగ్ సరిగా చేయకుంటే పది కాలాల పాటు ఉండాల్సిన రోడ్డు కొద్ది రోజుల్లోనే నెర్రెలు వారి రోడ్డు పగుళ్లు ఏర్పడి ప్రజాధనం వృధా అయ్యే అవకాశం మెండుగా ఉంది. సీసీ రోడ్డు వేసి క్యూరింగ్ చేయక పోవడంపై గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో వేసిన సీసీ రోడ్డుకు సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించకపోవడం అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే కాంట్రాక్టర్ సిసి రోడ్డు వేసి క్యూరింగ్ చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడేలా రోడ్డు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కాలనీ వాసులు కోరుతున్నారు.

## సంపూర్ణ పోషకాహారం అవశ్యకం




**వాస్తవ నేస్తం,భీంపూర్:** ఆరోగ్యవంత తరంకోసం గర్భిణీలు, పిల్లలు తప్పనిసరిగా సంపూర్ణ పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సిడిపివో నర్సమ్మ గుర్తుచేశారు. గురువారం భీంపూర్ మండలం పిప్పల్ కోటి గ్రామంలో పోషణ పక్వడలో భాగంగా అన్నప్రసన, అక్షరాభ్యాసలు సంప్రదాయబద్ధంగా జరిపించారు. గర్భిణీలకు చీర సరేలు చేసి సిమంతలు నిర్వహించారు. ఈ నెల 23 తేదీ వరకు ఈ కార్యక్రమాలు ఉంటాయని సీడిపివో నర్సమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ముంతాజ్, అంగన్వాడీ కార్యకర్తలు వెంకటమ్మ, సునీత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బైంసా లో జన సేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**వాస్తవ నేస్తం,భైంసా:** పట్టణంలోని ఐలమ్మ గద్దె వద్ద జన సేన పార్టీ 11 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జన సేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు ఆధ్వర్యంలో ఆటో యూనియన్ కార్మికులకు, ప్రజలకు, పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనసైనికులకు, జనసేన నాయకులకు, వీరమహిళలకు జనసేన ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సర్వ జన హితం సదా ప్రజా పక్షంసమ సమాజ స్థాపనకై పూరించిన సమర శంఖం ఇదే జనసేన ప్రస్థానం నవశకానికి మనదైన ముద్ర వేస్తూ, సుపరిపాలనే ధ్యేయంగా తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కొరకు,ప్రజాశ్రేయస్సు కోసం ఆంధ్ర ప్రదేశ్ లో జరగబోయే రేపటి ఎన్నికల తుదిపోరులో గెలుపు బాటకై ఉత్సాహంతో ముందుకు వెళ్దామన్నారు. ఈ కార్యక్రమంలో జన కార్యకర్తలు విద్యాసాగర్, ముత్యం, ప్రకాష్, మహమ్మద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే



**వాస్తవ నేస్తం,ముథోల్:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహను గురువారం ముథోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్ మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో కలిసి నియోజక వర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాల కల్పన, ఖాళీగా ఉన్న వైద్యుల, సిబ్బంది పోస్టుల భర్తీ చేయాలని ప్రతి పేదవారికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందిస్తున్న సంగతి తెలిసింది కాగా ప్రజలు స్వాధినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్యం అందేలా డాక్టర్లను అందుబాటులో ఉంచాలని కోరినట్లు తెలిపారు. ఆయనతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**పవర్ రామారావు పటేల్**



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలం వాట్టోలి గ్రామంలో ఇటీవలే షార్ట్ సర్క్యూట్ తో 32 లక్షల ఆస్తి నష్టంతో పాటు ఇండ్లను కోల్పోయిన బాధిత కుటుంబాలను గురువారం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పరామర్శించారు. విద్యుత్ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరగడం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అధైర్య పడవద్దని బాధిత కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఇండ్లు మంజూరయ్యేలా చూస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

## విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రకటించాలి

- రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపాలి
- రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ నూనెల ఆచార్య డిమాండ్

**వాస్తవ నేస్తం,నిర్మల్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రకటించాలి రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ నూనెల ఆచార్య డిమాండ్ చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విశ్వకర్మలది కీలక పాత్రను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు. గత ప్రభుత్వం విశ్వకర్మ విశ్వ బ్రాహ్మణుల నిర్లక్ష్యం చేసిందని, ప్రభుత్వం మంత్రిమండలి సమావేశంలో 16 కార్పొరేషన్లను ఆమోదం తెలిపినట్లుగానే విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటించాలన్నారు. విశ్వకర్మలకు ఐదు లక్షల రూపాయల వరకు వ్యక్తిగత రుణాలు బ్యాంక్ కాన్సెంట్ లేకుండ ఇవ్వాలన్నారు. 50 సంవత్సరాలు పైబడిన విశ్వకర్మలకు 5వేలు వృత్తి కళాకారుల పెన్షన్ ఇవ్వాలి అన్నారు. ఇల్లు లేని విశ్వకర్మలకు ఇందిరమ్మ ఇల్లు పథకం వర్తింపజేసి ఇండ్లు నిర్మించి ఇవ్వాలి డిమాండ్ చేశారు.జనాభా ప్రాతిపదికన విశ్వకర్మలకు రాజకీయంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలి



అన్నారు.తక్షణమే విశ్వకర్మ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## అంధకారంలో అర్లి(టీ)..



**వాస్తవ నేస్తం,భీంపూర్:** స్పెషల్ ఆఫీసర్ల పాలనలో గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు తప్పడం లేదు. గ్రామ పంచాయతీల పాలకవర్గం పదవీకాలం ముగియడంతో ప్రజా ప్రతినిధులు సైతం ప్రజల సమస్యలపై దృష్టి సారించడం లేదు. ముఖ్యంగా ప్రజలకు అవసరమైన తాగునీరు, వీధిదీపాల నిర్వహణను గాలికి వదిలేశారు. వేసవికాలం కావడంతో నీళ్లు రాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అర్లి (టీ) గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేసినప్పటికీ వాటి నిర్వహణను గాలికొదిలేశారు. దీంతో గ్రామంలో అంధకారం నెలకొంది. అధికారులు స్పందించి విధి దీపాలు ఏర్పాటు చేయాలని, తాగు నీటి సమస్యను తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు

**పాఠశాలలో కనీస సదుపాయాల కల్పన పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ లతో రివ్యూ నిర్వహించిన సీఎస్ శాంతి కుమారి**



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వస్తువులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో సమావేశంనుంచి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, పీఓ ఐటీడీఏ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలిసిపాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. మహిళా శక్తి కార్యక్ర మంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని సి.ఎస్ కలెక్టర్లను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ గా ఉంటారని అన్నారు. గ్రామంలో 2,3 మహిళా సంఘాలు ఉంటే పాఠశాలకు దగ్గరగా ఉన్న మహిళా సంఘానికి మొదటి సంవత్సరం అవకాశం కల్పించాలని, కమిటీ అధ్యక్షులు మెంబర్ కన్వీనర్ కలిసి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లుల కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తారని, రెండు సంవత్సరాల పాటు పాఠశాల నిర్వహణ కమిటీ ఉంటుందని, అమ్మ పాఠశాల నిర్వహణ కమిటీకి ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని సిఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫార్మలు కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సి ఎస్ కలెక్టర్లకు సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని సిఎస్ తెలిపారు. యూ.డి.ఐ.ఎస్.ఈ 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి జిల్లా సమాఖ్య కు అప్పగించాలని అన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులను మండలాల వారీగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలుగా కలెక్టర్ నియమించాలని, సదరు ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలను జిల్లా సమాఖ్య కు కలెక్టర్ కు సమర్పించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చుని, మిగిలిన పనులు జిల్లా సమాఖ్య కు కేటాయించాల్సి ఉంటుందని, డి ఎం ఎఫ్ టి, ప్రత్యేక అభివృద్ధి నిధులు, నరేగా నిధులను వినియోగించుకొని పాఠశాలలో మౌలిక వసతులు చేపట్టాలని అన్నారు. పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎం బుక్ లను పరిశీలించే జిల్లా కలెక్టర్ చెల్లింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో



**వాస్తవ నేస్తం,ముథోల్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం డీఈవో రవీందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ నెల 18 నుంచి 10వ తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధం చేయాలన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై హర్షనీయం

**ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావు**



**వాస్తవ నేస్తం, బోనకల్:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం ఇచ్చిన హామీలలో భాగంగా ఆర్యవైశ్యులను కార్పొరేషన్ గా ప్రకటించటంపై హర్షణీయమని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చెడే వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి మండల ఆర్యవైశ్య సంఘం తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల వారికి లబ్ధి చేకూరుతుందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటైన అనతి కాలంలోనే ఆర్యవైశ్యులను గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఆర్యవైశ్యులను పట్టించు కున్న పాపాన లేదని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన మూడు నెలల్లోనే ఆర్యవైశ్యులను గుర్తించడంపై ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావు, గుర్రం పూర్ణచంద్రరావు, గోపి, తెల్లాకుల శ్రీనివాసరావు, విశాలాక్షి బాబు, సీతారాములు, శ్రీను, సాయి బాబా, రంగా జనార్ధన్, రవి, చెన్నా సుధీర్, చిన్న భాను, బచ్చు వెంకటేశ్వర్లు, చింటూ, అనుమోలు వెంకటేష్, తదితరు లు పాల్గొన్నారు.

# మీరు ఏం వాడుతున్నారో, తింటున్నారో.. ఈ బండ గుర్తులే చెప్పేస్తాయి




ఉదయాన్నే బ్రాండెడ్ కంపెనీ పేస్టుతో దంతాలు శుభ్రపరచుకుంటాం. ప్యాకేజ్ కవర్లోని పిండితో ఇడ్లీలు వేసుకుంటాం. ప్యాకేజ్డ్ చిప్స్ తింటాం. కూల్ డ్రింక్ తాగుతాం. ఇంకా చాలా చేస్తాం. వాటిని వాడే ముందు.. అందులో ఎటువంటి పదార్థాలు ఉపయోగించారో ఎప్పుడైనా తెలుసుకున్నారా? పోనీ వాటి వల్ల ఏవైనా అనర్థాలు ఒనగూరుతాయో పరిశీలించారా? ఈ ప్రశ్నలకు మీ సమాధానం నో అయితే.. ఈ కథనం మీకోసమే.. వాస్తవానికి మనం వాడే నిత్యావసర వస్తువుల దగ్గర నుంచి ఆహార పదార్థాల వరకు అగ్ మార్క్ సంస్థ పరిశీలిస్తుంది. అందులో వాడిన పదార్థాల ఆధారంగా లేబులింగ్ ఇస్తుంది. ఇంతకీ ఆ లేబులింగ్ ఎలా ఉంటుందంటే.. మీరు ఏదైనా ఆహార ప్యాకెట్ తీసుకుంటే.. దాని పై భాగంలో దీర్ఘ చతురస్రాకార డబ్బాలో.. ఆకుపచ్చని వృత్తం ఉంటే అది శాఖాహార సంబంధమైన ఉత్పత్తి అని అర్థం. ఇక మాంసాహారంతో తయారుచేసిన ఆహార ఉత్పత్తి అయితే.. దాని ప్యాకెట్ పై దీర్ఘ చతురస్రాకార డబ్బాలో.. బ్రౌన్ కలర్ వృత్తం ఉంటుంది. ఈ రంగును అంతగా గుర్తు పట్టలేక పోతున్నామని వినియోగదారుల నుంచి ఫిర్యాదులు రావడంతో దానిని బ్రౌన్ కలర్ లోని ట్రయాంగిల్ కు మార్చారు. దీనివల్ల మనం తినబోతున్న ఆహారంలో ఎంతో కొంత మాంసం కలిపారు అని అర్థం. లేదా మాంసంతో తయారు చేశారని అర్థం.ఒకవేళ ఆహార ప్యాకెట్ పై స్త్ర తిరగబడి, నీలిరంగులో ఉంటే అందులో గ్లూటెన్ లేదని అర్థం. అగ్ మార్క్ గుర్తు ఉంటే.. ఆ ఆహార పదార్థం ఎటువంటి కల్తీకి గురి కాలేదని, నూటికి నూరు శాతం స్వచ్ఛమైనదని అర్థం. వేగాన్ అనే లోగో ఉంటే అందులో ఎటువంటి జంతు సంబంధిత పదార్థాల ు వాడలేదని అర్థం.. పర్సనల్ కేర్ ఉత్పత్తులకు సంబంధించిన ప్యాకెట్లపై బ్లాక్ లేదా రెడ్ కలర్ మార్క్ ఉంటే.. వాటి తయారీలో ఎంతో కొంత కెమికల్ వాడారని అర్థం. కెమికల్ స్థాయిని బట్టి అవి ఆరోగ్యానికి మంచివా? కాదా? అని మనమే నిర్ణయించుకోవాలి. ఇక బ్లూ కలర్ మార్క్ ఉంటే అది మెడిసిన్ కు సంబంధించినదని గుర్తుపెట్టుకోవాలి. ప్రత్యేకంగా ఆహార ఉత్పత్తులపై ఈ గుర్తులు ఎందుకు ఏర్పాటు చేస్తారంటే.. ఆహారం నిల్వ ఉండేందుకు ఎంతో కొంత కెమికల్స్ లేదా ఇతర పదార్థాలు వాడతారు. రుచికోసం, నాణ్యతను పెంచేందుకు, తాజాగా ఉండేందుకు కొన్ని కొన్ని కెమికల్స్ యాడ్ చేస్తారు. ఆ కెమికల్స్ ఎంత స్థాయిలో ఉపయోగించారో చెప్పేందుకేన్ ఆ గుర్తులు ఆహార ప్యాకెట్లపై ముద్రిస్తారు. అయితే అవి ఎంతవరకు ఆరోగ్యానికి మంచిది? కాదు? అనేది మనం ఉపయోగించే తీరును బట్టి ఉంటుంది.

# శివుడి శిరస్సుపై చంద్రవంక ఎందుకు ఉంటుందో తెలుసా?



శివుడు నిర్వికారి. ఎక్కడో స్మశానంలో ఉంటాడు. ఒళ్ళు మొత్తం బూడిద పూసుకుంటాడు. మొదటి మీద విబూది తో అడ్డంగా బొట్టు పెట్టుకుంటాడు. జులపాల జుట్టును ముడి వేసుకుంటాడు. అతని మెడలో నాగుపాము ఉంటుంది. చేతిలో త్రిశూలం, దానికి డమరుకం ఉంటుంది. ఒంటికి పులి చర్మం వస్త్రంగా ఉంటుంది. ఇవన్నీ ఒక ఎత్తు అయితే శివుడి శిరస్సు మీద చంద్రవంక ఉంటుంది. ఇంతకీ ఈ చంద్ర వంక ఎందుకు ఉంటుందో మీకు తెలుసా? క్షీరసాగర మధనం చేసే సమయంలో అమృతం తో పాటు విషం కూడా బయటికి వచ్చింది. దానిని స్వీకరించినందుకు దేవతలు భయపడ్డారు. అసురులు బెదిరిపోయారు. ఆ విషానికి సృష్టిని సైతం వినాశనం చేసే సామర్థ్యం ఉంది. ఈ ప్రమాదం తెలుసుకొని దేవతలు మూకుమ్మడిగా పరమేశ్వరుని దగ్గరికి వెళ్లారు. కాపాడమని కోరారు. దేవతల మొర ఆలకించిన శివుడు.. ఆ విషాన్ని తన గొంతులో దాచుకున్నాడు. ఆ విష ప్రభావం వల్ల అతని గొంతు నీలం రంగులో మారిపోయింది. ఫలితంగా నీలకంఠుడు అనే పేరు శివుడికి స్థిరపడిపోయింది. ఆ విషం వల్ల శివుడి శరీరం అత్యంత వేడిగా మారిపోయింది. దానిని తగ్గించేందుకు చంద్రుడిని తల మీద ఉంచుకోవాలని శివుడిని దేవతలు వేడుకున్నారు. దానికి శివుడు అంగీకరించక పోయినప్పటికీ.. చంద్రుడి తెలుపు రంగు, చల్లదనం వల్ల విష ప్రభావం కొంతవరకైనా తగ్గుతుందని దేవతలు ఒప్పించారు. దీంతో శివుడు దానికి తల ఊపాడు. దీంతో అప్పటినుంచి శివుడి తల మీద చంద్రుడు కొలువుదీరాడు. అలా చంద్రుడి వల్ల శివుడి పై విష ప్రభావం కొంత తగ్గింది. పురాణాల ప్రకారం దక్ష మహారాజుకు 27 మంది కూతుళ్లు. వారందరిని అనసూయ కుమారుడైన చంద్రుడికి ఇచ్చి వివాహం జరిపించాడు. అయితే చంద్రుడు తన కుమార్తెలందరిని ప్రేమగా చూసుకుంటాడని దక్షుడు భావించాడు. 27 మంది భార్యలు ఉన్నప్పటికీ వారిలో ఒక్క రోహిణి మీద మాత్రమే చంద్రుడు ఎక్కువ ప్రేమ చూపించేవాడు. దీంతో ఆ కుమార్తెలందరూ దక్షుడి వద్దకు వెళ్లి తమ బాధను చెప్పుకున్నారు. ఈ విషయంపై దక్షుడు చంద్రుడిని మందలిస్తాడు. అందర్నీ ఒకేలాగా చూసుకోవాలని కోరుతాడు. దానికి చంద్రుడు ఒప్పుకోడు. ఫలితంగా చంద్రుడిని దక్షుడు శపిస్తాడు. రోజురోజుకు వెలిగి చివరికి తగ్గి.. మొత్తానికి అంతర్ధానమవుతావని శపిస్తాడు. దీంతో దక్షుడి శాపానికి భయపడి చంద్రుడు తనకు విమోచనం కలిగించాలని బ్రహ్మ, విష్ణువును వేడుకుంటాడు. అయితే తమవల్ల కాదని వారు పరమశివుడి అనుగ్రహం కోసం తపస్సు చేయాలని సూచిస్తారు. అలా చంద్రుడు తపస్సు చేస్తే శివుడు ప్రత్యక్షమవుతాడు. శాపం గురించి తెలుసుకుంటాడు. అప్పటికే చాప ప్రభావం ఉన్న నేపథ్యంలో లోకకల్యాణం కోసం 15 రోజులు వెలుగుతూ, 15 రోజులు క్షీణిస్తూ ఉండాలని వరం ఇస్తాడు. అలా పౌర్ణమి, అమావాస్య ఏర్పడ్డాయని పురాణాలు చెబుతున్నాయి. ఇక శంకరుడు చంద్రుడి భక్తికి మెచ్చి తన శిరస్సు మీద స్థానం ఇచ్చాడు అంటారు. ఇలా చంద్రుడు శంకరుడి శిరస్సు మీద ఉండటంవల్ల శివుడిని చంద్రశేఖరుడు అంటారు.

# డీప్ ఫ్రిజ్‌లోని వాటర్ గడ్డకడుతుందా?



నేటి కాలంలో చాలా మంది ఇంట్లో రిఫ్రిజిరేటర్ తప్పనిసరిగి ఉటుంది. ఫ్రిజ్ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉండడం వల్ల గుడిసెలో జీవించేవారు సైతం దీనిని కొనుగోలు చేస్తున్నారనంటే ఆశ్చర్యం వేయక మానదు. ప్రతీ వేసవి రాగానే ఫ్రిజ్ గురించి చర్చ ఉంటుంది. కొందరు అప్పటికీ ఫ్రిజ్ లేనివారు కొత్తగా కొనుగోలు చేస్తారు. ఉన్నవారు ఏదైనా రిపేర్ రాకుండా ముందు జాగ్రత్తతో చెక్ చేయించుకుంటారు. అయితే చాలా మంది ఫ్రిజ్ ఉన్నవారు ఎదుర్కొనే సమస్య ఏంటంటే.. డీప్ ఫ్రిజ్ లో ఎక్కువగా ఐస్ గడ్డ కట్టుకపోతుంది. దీని వల్ల అందులో ఏవైనా పదార్థాలు ఉంచాలనుకుంటే ఇబ్బందిగా ఉంటుంది. ఆ సమస్యల తొలగించుకోవాలంటే ఇలా చేయాలి. ఫ్రిజ్ ఉన్న వారు చాలా మంది దానిని పట్టించుకోరు. ముఖ్యంగా ఫ్రిజ్ ఎంత నీట్ గా ఉంటే అంత మంచిది. లేకుంటే బయటి చెడు వాతావరణం ఫ్రిజ్ లోపలికి వెళ్లి ఆహార పదార్థాలపై పడి అలాగే ఉండిపోతుంది. అలాగే చాలా మంది ఫ్రిజ్ డోర్ ను పదే పదే తీస్తుంటారు. ఇలా తీయడం వల్ల సాధారణ రోజుల్లో ఎలాంటి సమస్య ఉండదు. కానీ వేసవిలో మాత్రం ఎక్కువగా కూల్ కాకుండా ఉంటుంది. అందువల్ల ఫ్రిజ్ డోర్ ను పదే పదే తీయడం మానుకోవాలి. ఫ్రిజ్ డోర్ కు ప్రధానంగా దాని మెయిన్ డోర్. ఇది కరెక్ట్ గా ఉంటేనే ఫ్రిజ్ కూల్ అవుతుంది. లేకుండా ఎంత సేపు పదార్థాలు ఉంచినా కూల్ కాకుండా ఉంటాయి. దీంతో ఫ్రిజ్ ఉన్న ఉపయోగం ఉండదు. ఫ్రిజ్ కూల్ కాపోవడానికి ప్రధాన కారణం డోయర్ సరిగ్గా లేకపోవడం. అంటే డోర్ కు ఉండే నల్ల పట్టీలు పాడైపోవడం వల్ల డోర్ సరిగ్గా పడదు. దీంతో ఇందులోకి బయటి గాలి ఎక్కువగా వెళ్తుంది. దీని వల్ల ఫ్రిజ్ కూల్ కాకపోవడమే కాకుండా డీప్ ఫ్రిజ్ లో ఉండే వాటర్ గడ్డ కట్టుకుపోతుంది. ఫ్రిజ్ లో వాటర్ ఆటోమేటిక్ గా వస్తుంది. ఈ వాటర్ ఎప్పటికప్పుడు ఫిల్టర్ అయితే ఎలాంటి సమస్య ఉండదు. ఇది సక్రమంగా పనిచేయకపోవడం వల్ల డీప్ ఫ్రిజ్ లోని వాటర్ గడ్డకట్టుకుపోతాయి.

# భార్య మనసు గెలవాలంటే భర్త ఏం చేయాలి




ఈ సమాజంలో భార్యభర్తల బంధం చాలా గొప్పది. ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి పెళ్లి అనే బంధంతో ఒకరికి ఒకరు తమ జీవితాలను పంచుకుంటారు. కేవలం మూడు ముళ్లు వేయడంతో ఆ వ్యక్తిని భర్తగా అంగీకరించి అత్తగారింటికి వెళ్లి ఇక నా జీవితం నా ప్రపంచం ఇక్కడే అని సిద్దమవుతుంది ఆడపిల్ల. తల్లిదండ్రి, పుట్టిన ఊరు అందరిని వదిలేసి వచ్చే ఆ అమ్మాయిని సంతోషంగా చూసుకోవడం ఆ అత్తింటి కర్తవ్యం. ఆమెకు కావాలని కష్టం తేకూడదు. ఆమె కంట నీరు తెప్పించకూడదు.కనీసం భర్త అయినా ఆమె సంతోషం గురించి ఆలోచించాలి. ఇంటిల్లి పాదికి ఏం కావాలి? ఎవరిని ఎలా చూసుకోవాలి? పిల్లలకు ఏం కావాలి? అత్తమామకు ఏం కావాలి? భర్తకు సమయానికి వంట ఎలా అందించాలి అని ఆలోచిస్తూనే చిటికెలో అన్ని పనులు చేసేస్తుంటుంది ఆ ఇల్లాలు. అలుపెరుగని ఆమె ప్రయాణం చాలా గొప్పది. ఆరోగ్యం బాగలేకపోయినా, ఎంత ఇబ్బంది ఉన్నా.. ఇంట్లో వారికోసం తన ఒల్లును కష్టపెడుతూనే ఇంటిల్లిపాదికి సంతోషాన్ని ఇవ్వాలి అనుకుంటుంది. మరి ఆమె కోసం భర్త ఆలోచించాలి కదా.. కూర వండిపెట్టినప్పుడు ఏమే ఈ రోజు కూర బాగుందే.. అంటే చాలు గంట సేపు వంటకోసం పడ్డ కష్టాన్ని సెకన్ లో మర్చిపోతుంది. రోజు మొత్తం జీతం లేని పని చేస్తూ.. భర్త తెచ్చే మూరె మల్లెపూలతో మురిసిపోతుంది. ఎప్పుడో ఒకసారి ఆయన తెచ్చే చీరనే ఆమెకు ఇంద్రధనుస్సు. కాలచక్రంలో జీవితం గడిసిపోతుంటే.. భర్త పొగడ్తలే ఆమెకు పౌర్ణమి వెలుతురులు. అప్పుడప్పుడు కాస్త వంటింట్లో సాయం, లేదా అలసి పోతున్నావా అనే మాట ఆమెకు కొండంత అండ. పనిలో సాయం చేయకపోయినా.. నువ్వు నా లక్కీ పర్సన్ అంటే చాలు లక్ష పనులు అయినా అలవోకగా చేస్తుంది మీ ఇంటి మహాలక్ష్మీ. ప్రస్తుతం పెరిగిన ఖర్చుల దృష్ట భార్యలు ఉద్యోగాలు కూడా చేస్తున్నారు. ఇంట్లో పనుల కోసం ఉదయం 4గంటలకు తమ గడియారం మొదలైతే.. 9కి ఆఫీస్ కి ఆ తర్వాత ఇంటికి 6. వచ్చాక మళ్లీ ఇంట్లో పనులు. డబ్బు సంపాదిస్తూనే ఇంటి పనులను కూడా ఇష్టంగా చేసే ఆ ఇల్లాలిని కష్టపెట్టకుండా అర్థం చేసుకుంటే సరిపోదా.. కానీ అయినా ఆమెకు ఈసడింపులే.. ఆరోగ్యం బాగలేకపోయినా అడిగే భర్త లేకపోతే పెళ్లి బందానికి..ఆమె పడే కష్టానికి అర్థం ఏమిటి? అందరిని వదిలేసి వచ్చిన తన త్యాగానికి విలువ ఏమిటి? సో కాస్త ఆలోచించండి హస్బెండ్లు. మీ భార్యామణి కోసం మణీ బ్యాంక్ తీసుకురావాలా? కనీసం ఆమె గురించి కేర్ తీసుకుంటే చాలా? ఎందులో ఉందో ఆమె సంతోషం? థింక్ వన్స్.. తర్వాత అంత హాపీనే..

# తల్లిదండ్రులకు మొదటి సంతానంపై అంత ప్రేమ ఎందుకు?



కొందరు మహానుభావులు మాత్రమే డిఫరెంట్ లైఫ్ ను ఎంచుకుంటారు. కానీ మిగిలిన వారందరి జీవితం.. బాల్యం ఆపై స్కూల్, కాలేజ్, జాబ్ అంటూ పాత చింతకాయ పచ్చడి మాదిరి మాత్రమే ఉంటుంది. ఇందులోనే కష్టాలు, సుఖాలు, ఆటలు, పాటలు, లవ్వులు అంటూ అన్ని సాగుతాయి. దీని తర్వాత ఉండే ఘట్టమే బృహత్తర ఘట్టం అని చెప్పవచ్చు. అదేనండి పెళ్లి.. మరి పెళ్లి తర్వాత... వామ్మో గ్యాప్ వద్దు.. ఆ గ్యాప్ లేకుండానే పిల్లలు పుట్టేయాలి. గ్యాప్ ఉంటే మీ కోడలికి ఇంకా పిల్లలు పుట్టలేదా ఎందరు పిల్లలు? అయ్యో పలానా వారికి ఇంకా పిల్లలు పుట్టలేదట. వద్దనుకుంటున్నారా? ప్లాన్ చేసుకోవడం లేదా? ఎదగడానికి పిల్లలు అడ్డు వస్తున్నారని కనడం లేదంట అక్క విన్నావా వారి కోడలు చేష్టలు. ఈ కాలమే వేరుగా ఆలోచిస్తుంది అంటూ వామ్మో పొద్దున లేచిన దగ్గర నుంచి ఇలాంటి మాటలు మీరు కూడా వింటూనే ఉంటారా? అంత బాగుండి పిల్లలు సంవత్సరం లోపు పుడితే బాగుంటుంది లేదంటే అంతే సంగతి. ఇలా ఇన్ని మాటల మధ్య పిల్లలు పుడితే.. ఆనందమే వేరు.. అందుకే ఇప్పుడు మన టాపిక్.. ఎన్నో మాటలు, ఎన్నో గొంతులు ప్రశ్నిస్తుంటే ఒక్కసారిగా ఏవండి నేను ప్రెగ్నెంట్.. కన్సివ్ అయ్యాను అంటే భర్త ఆలోచించకుండా భార్యను గాల్లో ఎత్తుకొని తిప్పుతాడు. ఇక ఆమె కడుపుతో ఉన్నప్పటి నుంచి ఇద్దరు కూడా సంతోషంగా ఉంటారు. అప్పటికి ఇంట్లో లేని సందడి.. ఒక్కసారిగా కారు మబ్బులను చీలుస్తూ వెలుతురు వచ్చినంత సంతోషం ఉంటుంది ఆ ఇంట్లో.. అలా పాపైనా బాబైనా ఎవరు పుట్టినా కూడా ఆ ఇల్లు సంతోషంగా ఉంటుంది. సమాజం ఏం అనుకుంటుదో అనే సందేహం. లేదా వారసులు కావాలనే కోరిక మొదటితో పోతుంది. రెండవ బేబీ కోసం ఎదురుచూస్తుంటారు దంపతులు. కానీ మొదటి పిల్లల వల్ల అప్పటికే అలిసి పోయి ఉంటారు. పిల్లల మీద ముద్దు ముచ్చట్లు కూడా తీరిపోతాయి. అయినా పిల్లలు పుట్టే వరకు పుట్టాలని ఎంత సంతోషపడుతామో.. వారు పెరుగుతుంటే కూడా అంతే సంతోషిస్తాము. కానీ వారు పెరిగే క్రమంలో పనులతో చాలా అలిసి పోతారు కూడా. అందుకే కాస్త మొదటి సంతానంపై ఉన్న ప్రేమ రెండవ సంతానం పై ఉండదనే చెప్పాలి. అంతేకాదు పిల్లలు పుట్టకంటే ముందు ఖర్చులు ఉంటాయని తెలుసుకుంటాం. ఖర్చులు ఉంటాయని తెలుసుకోవడం వేరు.. వాటిని ప్రత్యక్షంగా ఫీల్ అవడం వేరు. అందుకే పిల్లలు పెరుగుతంటే ఆ ఖర్చులు, కష్టాలు, అన్ని చూస్తూ పిల్లల కోసం పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడాలని.. పిల్లల మీద కంటే సంపాదన మీద ఎక్కువ ఆసక్తి చూపిస్తారు కొందరు తల్లిదండ్రులు. పరిస్థితులు ఏవైనా మొదటి సంతానం కంటే రెండవ సంతానం మీద కాస్త ప్రేమ తక్కువే ఉంటుందట.

## శనివారం అందుకే నాన్ వెజ్ తినొద్దు అంటారు..



నాన్ వెజ్ ఫుడ్ అనగానే ఎవరికైనా నోరూరుతుంది. ప్రధానంగా చికెన్, మటన్, చేపలతో కూడిన ఆహారం భలే రుచిగా ఉంటుంది. దీంతో కొందరు వారానికి రెండు నుంచి మూడు సార్ల నాన్ వెజ్ లేనిదే ముద్ద దిగది అని అంటారు. మిగతా ఆహార పదార్థాల కంటే నాన్ వెజ్ లో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి తీసుకోవడం వల్ల దీర్ఘ కాలికంగా ఎనర్జీ ఉంటుంది. అయితే కొందరు వారంలో రెండు లేదా మూడు రోజుల ఉపవాసాల పేరిట నాన్ వెజ్ ను ముట్టుకోరు. ముఖ్యంగా ప్రతీ శనివారం చాలా మంది నాన్ వెజ్ జోలికి వెళ్లరు. దీనిని ధార్మిక కారణాలే కాకుండా సైంటిఫిక్ రీజన్ కూడా ఉంది. అదేంటో తెలుసుకోవాలని ఉందా? సాధారణంగా శనివారం అనగానే చాలా మంది ఒక ఉత్సాహం ఉంటుంది. ఎందుకంటే తెల్లారిదే ఆదివారం సెలవు ఉంటుంది. పిల్లలకు స్కూల్ సెలవు ఉంటుంది కాబట్టి ఇంట్లో సరదాగా ఉండొచ్చని అనుకుంటారు. ఉద్యోగులు, వ్యాపారులు ఆదివారం సెలవు దినం కావడం వల్ల ఇంట్లో కుటుంబ సభ్యులతో గడుపుతారు. ఈ తరుణంలో నాన్ వెజ్ వంటకాలను తీసుకుంటూ ఇష్టంగా తింటారు. కానీ శనివారం మాత్రం చాలా మంది నాన్ వెజ్ జోలికి వెళ్లరు.కలియుగ దైవంగా భావించే శ్రీ వేంకటేశ్వర స్వామికి శనివారం అంటే మహా ప్రీతి. అందువల్ల ఆయన కోసం ఈ రోజు నాన్ వెజ్ జోలికి వెళ్లకుండా ఉపవాసంతో ఉంటారు. మరికొందరు శని మహాత్ముడిని పూజించడం వల్ల.. ఇంకొందరు ఆంజనేయ స్వామిని ఆరాధిస్తూ ఆయన కోసం శనివారం నాన్ వెజ్ జోలికి వెళ్లరు. ఇక కొందరు చెబుతున్నదేంటంటే.. వారంలో ఒకరోజు కడుపు ఖాళీగా ఉంచుకునేందుకు శనివారం ను ఎంచుకున్నామంటున్నారు. అయితే శనివారం ఈ కారణాల వల్లనే కాకుండా నాన్ వెజ్ కు దూరంగా ఉండడమే మంచిదని సైన్స్ కూడా చెబుతుంది. ప్రతీ శనివారం భూమిపై చంద్రుడి ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

# నా మూవీ గురించి కూడా నలుగురు మాట్లాడాలి



టాలీవుడ్ యువ హీరో విశ్వక్ సేన్, చాందిని చౌదరి ప్రధాన పాత్రల్లో వచ్చిన తాజా చిత్రం 'గామి'. సోషియో ఫాంటసీగా వచ్చిన ఈ చిత్రం మార్చి 08న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. అయితే తాజాగా ఈ సినిమా ప్రెస్ మీట్‌లో పాల్గోన్న విశ్వక్ సేన్ టాలీవుడ్ పెద్దలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రీసెంట్‌గా మలయాళం నుంచి 'ప్రేమలు' అనే సినిమా తెలుగులో విడుదలైన విషయం తెలిసిందే. అయితే 'ప్రేమలు', 'గామి' సినిమాలు ఒకే టైంలో విడుదలయ్యాయి. ఇక ప్రేమలు చూసిన సినీ ప్రముఖులు ఎక్స్ వేదికగా మూవీపై ప్రశంసలు కురిపిస్తున్నారు.. అయితే గామి సినిమాపై ఏ సెలబ్రిటీ స్పందించడం లేదు.. మరోవైపు నెటిజన్లు కూడా సోషల్ మీడియాలో నెగిటివ్ స్ప్రెడ్ చేయడంతో మూవీ కలెక్షన్స్ తగ్గుతున్నట్లు తెలుస్తుంది. ఇక తాజాగా గామి మూవీ ప్రెస్ మీట్‌లో పాల్గోన్న విశ్వక్ సేన్ మూవీపై మాట్లాడుతూ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'చాలా రిస్క్ చేసి 'గామి' సినిమా తీశాం. ఇది కమర్షియల్‌గా హిట్ అయినందుకు చాలా ఆనందంగా ఉంది. మేం ఆరేండ్లు కష్టపడి తీసిన సినిమా ఇది. మా సినిమాను కూడా నలుగురు పెద్ద మనుషులు చూసి.. మాట్లాడితే బాగుంటుంది. ఇది మన తెలుగు సినిమా. ఇలాంటి చిత్రం ఇప్పటి వరకు రాలేదని గర్వంగా చెబుతాను. మరో 20 ఏళ్ల తర్వాత తెలుగులో ఇలాంటి సినిమా వచ్చిందని గర్వంగా చెప్పొచ్చు. అంటూ విశ్వక్ వెల్లడించాడు. కాగా విశ్వక్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.

# చాలా మంది రిజెక్ట్ చేశారు..



సినిమా అనేది ఒక రంగుల ప్రపంచం. ఈ రంగంలో రాణించాలంటే చాలా కష్టపడాలి. మనలో ఉన్న టాలెంట్‌ని నిరూపించుకోవడానికి అవకాశం వచ్చే వరకు ఎదురు చూస్తూనే ఉండాలి. అందం, అభినయం అన్నీ ఉన్నా.. నటించే అవకాశం రాక వెనుదిరిగిన వాళ్లు చాలా మంది ఉన్నారు. ఒక సినిమాలో నటించే అవకాశం అంత ఈజీగా రాదు. వారసత్వాన్ని పక్కన పెడితే బయట నుంచి వచ్చే వాళ్లు తొలి సినిమా కోసం ఓ మినీ యుద్ధమే చేస్తారు. నటి దివి కూడా సినిమా చాన్స్‌ల కోసం పెద్ద యుద్ధమే చేసిందట. అవకాశాల కోసం ఆఫీసుల చుట్టు తిరిగి తిరిగి అలిసిపోయిన సందర్భాలు ఉన్నాయట. ఒకనొక సందర్భంలో రవితేజ సరసన నటించే అవకాశం వచ్చినట్లే వచ్చి చేజారిపోయిందంట. బిగ్‌బాస్ ద్వారా ఫేమస్ అయిన ఈ బ్యూటి..తాజాగా లంబసింగి అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నెల 15న ఈ మూవీ రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..తన సినిమా కష్టాల గురించి చెబుతూ ఎమోషనల్ అయింది. మోడలింగ్ నుంచి వచ్చిన నేను సినిమా అవకాశాల కోసం చాలా కష్టపడ్డాను. చాలా ఆఫీసుల చుట్టు తిరిగాను. ఎన్నో ఆడిషన్స్ ఇచ్చాను. చాలా మంది రిజెక్ట్ చేశారు. కొంతమంది ఫోన్ చేస్తామని చెప్పి..మళ్లీ టచ్‌లోకి కూడా రాలేదు. మరికొంతమంది మొహం మీదే తిరస్కరించారు. సన్నగా ఉన్నానని ఒకరు .. లావుగా ఉన్నావంటూ మరొకరు రిజెక్ట్ చేసేవారు. ఆ సమయంలో చాలా బాధపడేదాన్ని. బాత్రూమ్‌లో షవర్ పెట్టుకొని, నోరు మూసుకొని ఎన్నోసార్లు ఏడ్చాను. బెడ్‌పై దిండు కవర్ చేసుకొని వెక్కివెక్కి ఏడ్చిన సందర్భాలు చాలా ఉన్నాయి. చాన్స్‌ల కోసం ఓ పాటలో నటిస్తే..డాన్స్ సరిగా చేయలేదని ట్రోల్ చేశారు. ఇంకా ఘోరం ఏంటంటే.. ఓ సినిమాలో సెలెక్ట్ చేసి.. రాత్రికి రాత్రే మార్చేశారు. అది రవితేజ గారి సినిమా. అందులో రవితేజ పక్కన లీడ్ రోల్. ఐదు రోజుల్లో షూటింగ్ స్టార్ట్ అవుతుండగా రాత్రికి రాత్రే నన్ను మార్చేశారు.



## 'ది 100' అంటూ వస్తున్న మొగలిరేకులు హీరో..
## ఇంట్రెస్టింగ్‌గా మోషన్ పోస్టర్

మొగలిరేకులు సీరియల్ ఫేమ్ ఆర్కే సాగర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ది 100' ఈ సినిమాకు రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వం వహిస్తుండగా.. ధన్య బాలకృష్ణ, మిషా నారంగ్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి ఫస్ట్ లుక్ విడుదల చేయగా ప్రేక్షకుల వద్ద నుంచి సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది. అయితే తాజాగా మూవీ నుంచి మేకర్స్ మోషన్ పోస్టర్ విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్ గమనిస్తే.. సాగర్ విక్రాంత అనే ఐపీఎస్ అధికారి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాపై దర్శకుడు రాఘవ్ ఓంకార్ మాట్లాడుతూ.. ఈ చిత్రం మంచి యాక్షన్ ఎంటర్‌టైనర్ గా రాబోతుందని తెలిపాడు. విక్రాంత్ అనే ఐపీఎస్ పాత్రలో ఆర్కే సాగర్ ఇంప్రెస్ చేయనున్నాడు, ఇదొక ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ అలాగే కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయని, ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లే తో ఈ సినిమా ఉంటుందని ఈ చిత్ర నిర్మాతలు తెలిపారు. ఈ సినిమాకు శ్యామ్ కె నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. అర్జున్ రెడ్డి, యానిమల్ ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్స్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రం త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనుంది. గిరిధర్, ఆనంద్ (దొంగ దొంగ ఫేమ్), లక్ష్మీ గోపాల్ స్వామి (అరవింద సమేత ఫేమ్), కళ్యాణి నటరాజన్, బాలకృష్ణ, జయంత్, విష్ణు ప్రియ (యాంకర్) తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'సిద్ధార్థ' అనే సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చి, ప్రభాస్ 'మిస్టర్ ఫర్‌ఫెక్ట్', 'షాదీ ముబారక్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు.



# ఎంతో ఇష్టంతో సర్జరీ చేయించుకున్నా

అనన్య నాగళ్ల.. ఈ తెలుగందం త్వరలో భయపెట్టేందుకు రెడీ అయింది. ఆమె ప్రధాన పాత్రలో నటించిన హారర్ మూవీ తంత్ర మార్చి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో ప్రమోషన్స్ మీద ప్రమోషన్స్ చేస్తోందీ బ్యూటీ. ఈ క్రమంలో రక్తం అమ్ముతూ ఓ హారర్ స్కిట్ చేసిన అనన్య నాగళ్ల ప్రస్తుతం ఇంటర్వ్యూలతో బిజీగా ఉంది. ఈ మధ్యే నిర్మొహమాటంగా తాను సర్జరీ చేసుకున్నట్లు వెల్లడించింది అనన్య. లిప్ ఫిల్లర్స్ వాడినట్లు తెలిపింది. తాజాగా మరోసారి ఈ ప్రశ్న ఎదురవడంతో.. అసలు ఎందుకు లీక్ చేసా్రా దేవుడా అని తల బాదుకుంది. ఆమె మాట్లా డుతూ.. లిప్ ఫిల్లర్ అనే చిన్నపాటి సర్జరీ చేయించుకున్నాను. అయితే అదేమీ శాశ్వతంగా ఉండదు. ఒక ఏడాదిలో పెదాలు మళ్లీ మామూలైపోతాయి. అప్పుడప్పుడూ మనకు హెయిర్ స్టైయిల్ మార్చాలని ఉంటుంది కదా.. అలా ఊరికే ట్రై చేయాలనిపించింది. అందుకే లిప్ ఫిల్లర్ చేయించుకున్నాను. కానీ ఇప్పుడది పోయింది' అని చెప్పుకొచ్చింది. ఇకపోతే అనన్య నాగళ్ల తన పెదాలకు సర్జరీ చేయించుకున్న విషయాన్ని అభిమానులు ఎప్పుడో పసిగట్టారు. 2022లోనే తను లిప్స్‌కు సర్జరీ చేయించుకుందంటూ వార్తలు వెలువడ్డాయి. ఇన్నాళ్లకు ఆ సర్జరీ నిజమేనని అంగీకరించింది అనన్య.



# అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌కు ముహూర్తం ఫిక్స్?

'పుష్ప' సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా అవతరించాడు టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. ఈ సినిమాతో బన్నీ దేశవ్యాప్తంగా తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నాడు. ఇక ఈ సినిమాకు నేషనల్ అవార్డు రావడంతో ఇప్పుడు బన్నీ సినిమాలకు మామలు డిమాండ్ లేదు. ఒక్క టాలీవుడ్ మాత్రమే కాదు అన్ని ఇండస్ట్రీలలో అల్లు అర్జున్ సినిమా వస్తుందంటే ఎక్కడలేని అంచనాలు క్రియేట్ అవుతున్నాయి. అయితే అల్లు అర్జున్ ప్రస్తుతం 'పుష్ప' సీక్వెల్‌లో నటిస్తున్న విషయం తెలిసిందే. సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుండగా.. ఆగష్ట్ 15న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అనంతరం బన్నీ అట్లీ కాంబోలో మూవీ రానున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. గతేడాది 'జవాన్' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు తమిళ దర్శకుడు అట్లీ. ఇక ఈ సినిమా అనంతరం అల్లుఅర్జున్‌తో మూవీ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి స్క్రిప్ట్ పనులు కూడా పూర్తయ్యాయని తెలుస్తుంది. దీనికి సంబంధించి ఒక వీడియో కూడా వైరల్ అవుతుంది. అట్లీ తన అసిస్టెంట్ దర్శకులతో స్క్రిప్ట్ గురించి డిస్కస్ చేస్తున్నట్లు వీడియో ఉంది. ఇక ఈ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ అల్లు అర్జున్ పుట్టినరోజు(ఏప్రిల్ 08) నాడు ప్రకటించనున్నట్లు టాక్. సన్ పిక్చర్స్ సంస్థ ఈ సినిమాను ప్రొడ్యూస్ చేయబోతున్నట్లు టాక్. కాగా ఈ సినిమా కోసం బన్నీ ఏకంగా రూ.120 కోట్లు డిమాండ్ చేశాడని తెలుస్తుంది. ప్రస్తుతం బన్నీకున్న క్రేజ్ దృష్ట్యా మేకర్స్ సైతం అంత మొత్తంలో రెమ్యునరేషన్ ఇవ్వడానికి రెడీ అయిపోయారట.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com